ధన—అన్నపూర్ణమ్మా! మా గదిలోకివచ్చి నాపీటమీద కూర్చున్నాడు యితడుయెవరు?

అన్న—ఈయనయెవరో బహుతమాషావాడుగా కనపడుతూ వున్నాడు! నాకింతకంటె యేమీ తెలియదు. ఈయనను వుంచడమో పంపించివెయ్యడమో మీలోమీరేచూచుకోండి. (అనివెళ్ళుచున్నది)

[అప్పు డిందుముఖియు, విశాలాక్షియు, సుమంత్రుఁడును తమ పీటలమీద కూరుచుండగా, ధనపాలుఁడు తనకుపీటలేక నిలుచుండి విజయవర్మతో సంభాషణ కారంభించుచున్నాఁడు.]

ధన—విజయవర్మ (వీపుమీఁదతట్టి) అయ్యా! ఈగదిమాది. మేము ప్రత్యేకంగా మాకోసం యేర్పరుచుకున్నాము.

విజ—మీరు బహుదొడ్డవారు. అక్కరలేదు. అగ్రస్థానమందు నేను కూర్చోను. మీఆదరణకు సంతోషించాను.

ధన—మిమ్మలిని యిప్పుడు యెవరూ అగ్రస్థానమందు కూర్చోమనడంలేదు. మీరు యీగదిలోనుంచి తక్షణం లేచిపోవలెను. ఈ పీటనాది. (అని చేతితో పీట కొట్టుచున్నాడు.)

విజ—ఈపీటమీదనుంచిలేచి యింకొకటిపీటమీద కూర్చోమంటూవున్నారా? అక్కరలేదు. నాకు యిక్కడనే సౌఖ్యంగా వున్నది. పెద్దవాణ్ని ఆయననే ఆపీటమీద కూర్చోనియ్యండి.

ధన—ఈయన నామాట వినకుండా వున్నాడు. మామగారు మీరు గట్టిగాచెప్పండి

సుమం—పాపం. ఈచిన్నవాడికి చెవుడని నీకు తెలియలేదా?

ధన—ఆమాట యితడు మొట్టమొదటనే నాతో యెందుకు చెప్పగాడు? ఆలాగైతే యిప్పుడు యీయనకు తెలిసేటట్టుచేస్తాను.

(బిగ్గరగా అరచుచు) అయ్యా! ఇది నాగది; ఇది నాపీట; ఈయననా మామగారు; ఈ సుందరులు నా—(అని చూపుచున్నాఁడు.)

విజ—చిన్నవాడవయినా నీయోగ్యత బహుదొడ్డది. అగ్రస్థానమందు కూర్చోకపోతే యీకన్యలయిద్దరి మధ్యనైనా కూర్చోమంటారా? అలాగే కూర్చుంటాను. పట్టుపట్టి అన్నిటిలోనూ మూర్ఖత్వంచెయ్యరాదు. (అని తనపీట వారి యిద్దరిమధ్యను వేసికొని కూరుచున్నాఁడు.)

ధన—(కోపముతో ఇటునటు తిరిగి విస్తరి చేతఁబట్టుకొని) ఈవిస్తరి నాది. మీరు లేచిపోవలెను.

విజ—(విస్తరి చేతిలోనుండి పుచ్చుకొని) అయ్యా! నానిమిత్తం మీకీ ఆయాసమంతా యెందుకు? మీరు తెచ్చియివ్వకపోతే యీ విస్తరి వడ్డనచేసేమనిషి తీసుకునిరాదా? మీరు శ్రమపడకండి.

ధన—ఇది మరీబాగావున్నది. విస్తరిమాత్రమేకాదు. నా చెంబులజోడూ వెండిగిన్నెకూడా పుచ్చుకో. (అని కోపముతో తెచ్చి ముందుపడవేయుచున్నాఁడు.)

విజ—(అవి పుచ్చుకొని తనవద్ద పెట్టుకొని) అయ్యా! నేను మీరుణం యెలాతీర్చుకోగలనో తెలియకుండావున్నది. ఇంతమంది గృహస్థులను చూచినాను గాని మీవంటి అతిథికి యింత శ్రద్ధాభక్తులతో స్వయంగా వుపచారంచేసేవారిని నేను యెక్కడా చూడలేదు. ఇఖ మీరు వుపచారంచేస్తే నేను అంగీకరించను. ఎవరినైనా నవుకరును ఆజ్ఞాపించండి.

. ధన—ఇప్పుడు నీకు వుపచారం యెవరు చెయ్యవచ్చినారు? నాకు స్థలంలేక నేను తంటాలు పడుతూవున్నాను. నేను యెక్కడకూర్చోను? అలాగయితే నాకు భోజనమే అక్కరలేదు. నీవు వక్కడవే కూర్చుని భోజనంచెయ్యి. నేను వెళ్ళుతాను. (అని కొంచెము నడుచుచున్నాఁడు)

విశా—అయ్యా! ఈపెద్దమనిషికి చెవుడు. ఈయనచూస్తే ఘరానామనిషిలాగు కనపడుతూ వున్నా(డు. చెవిటివాడితో వృథాగా యెందుకు ఆయాసపడుతారు? ఈయనను యీవిస్తట్లో భోంచెయ్యనిచ్చి మీరు మరివకవిస్తరి వేయించుకొని కూర్చోండి.

సుమం—అవును. నీవు వేరే విస్తరి వేయించుకొని కూర్చో.

విజ—వడ్డనచెయ్యవచ్చును. నాఅభ్యంతరంలేదు. (చండిక వడ్డించుచున్నది.)

ధన—(చివరనుకూర్చుండి) మామగారూ! మీరు యేమనుకున్నారో కాని యిదిమాత్రం బాగున్నదికాదు—చండీ! వేసుకున్న విస్తరి వకరికివిడిచిపెట్టి కడపంక్తిని కూర్చోవడం వ్యసనకరంగా వుంటుందోలేదో నీవుచెప్పు. నలుగురిలో తిరిగేవాడికి యింతకంటె అవమానం యేమిటి?

ఇందు—మీకు ఆపందేహంవుంటే నావిస్తరివద్ద యెగువను కూర్చోండి. (అని లేచుచున్నది.)

ధన—అక్కరలేదు. అందుకోసంకాదు. కాని—

విజ—నావంటి కొత్తవాణ్ని యీప్రకారంగా అందరికంటెనూ మొదట కూర్చోమని బలవంతపెట్టడం మీవంటి పరోపకారపారీణులకు తగివున్నది. మీరుచేసిన ఆదరణ నేను బ్రతికివున్నంతకాలమూ మరిచిపోను. నామాట నమ్మండి.

ధన—ఆదరణాలేదు గీదరణాలేదు వూరుకో. నేను అన్న మాటలన్నీ నీకు వినపడ్డట్టయితే సిగ్గునూాల యిటువంటిమాటలు యెప్పుడూ అనవు. చండీ! చండీ! వినిపించుకోవేమి? నాకు విస్తరి విస్తరి తినడాని కారంభిస్తే బకాసురుడిలాగు యితడు పిండివంటలూ అన్నీ మింగివేస్తాడు. ఈవృకోదరుడు భోజనానికి మొదలుపెట్టకమునుపే నాకుకూడా వేరేవడ్డించు.

చండి—ఇల్లంతా తగులుపడిపోతూవున్నట్టు అలా అరుస్తావేమయ్యా? మీకు యేమికావలెను?

ధన—నాకు యేమికావలెనా? ఈచెవిటివాడు నావిస్తరి కడతేర్చినాడు. మరివకవిస్తరి కావలెను.

చండి—విస్తరా? (అని పరుగెత్తుచున్నది.)

విజ—నేను చూచినవాటిలోకెల్లా యిది మహామంచిసత్రం.

ధన—ఇక్కడ అన్నీప్రియమని అయ్యగారికి యింకాబోధపడలేదు. అయ్యా! వక్కనిముషం వోపికపెట్టు. అంతా తెలుస్తుంది.

విజ—మీరు నాకోపంకనిపెట్టుకొని వుండనక్కరలేదు. ఆరంభించండి. (అని తినుట కారంభించు చున్నాడు.)

చండి—ఆహాహాహా! విస్తరియిదుగోనండి.

ధన—ఎందుకునవ్వుతావు? నవుకర్లు యిలాగు నవ్వడం నేను యెక్కడా చూడలేదు!

చండి—ఆభోజనంచేసేవారితో మీరు కలుసుకోవడానికి యెంతో తొందరపడవలెనుగదా అని నవ్వుతూ వున్నాను. ఈ విందుకయినసొమ్మంతా యిచ్చుకోవడం మీరేకదా?

ధన—సొమ్మా? నేనే యిచ్చుకోవడం! నాకూ ఆముగ్గురికీ నేను యిస్తాను. నేను యెన్నడూ ముక్కూ మొగమూ యెరగని ఆ కొత్తవాడి తిండికి మాత్రం నేను యివ్వను. ఇప్పుడే చెపుతూవున్నాను.

సుమం—అలాఅనడం సిగ్గులచేటు. అటువంటి పెద్దమనిషి తన భోజనానికి నిన్ను యిమ్మంటాడనుకొన్నావా యేమిటి? అతడు నీవు యిచ్చినా పుచ్చుకోడు.

విజ—ఓసుందరులారా? ఈకూర బహుబాగావున్నది. మీకు తెప్పింతునా?

విశా—ధనపాలా! ఇతడు చెవిటివాడయినా యెంతమర్యాదాగా మాటాడుతూ వున్నాడో చూచినావా?

ధన—పొగడండి. ఇంకా పొగడండి.

విజ—కాంతలారా! క్షమించండి. మీరేమో మాట్లాడుతూ వున్నట్టున్నారు.

ధన—ఈవిడె మీసంభాషణ బహుమర్యాదాగావున్నదంటూ వున్నది. హహహా!

విజ—బాగానేవున్నది. కాని యిది నిలవవుండదు. ఇక వకమాసం పోయిన తరువాత పెడితే చాలాకాలం నిలవవుంటుంది.

ధన—చండీ! నాకుమాత్రం వక్క చక్రకేళీ అరటిపండు తీసుకునిరా. దానిఖరీదు నేను వేరేయిస్తాను.

చండి—ఖరీదు పండువక్కంటికి రెండేసిడబ్బులు. ఇదుగోపండు. (అని క్రింద పెట్టుచున్నది.)

విజ—(చటుక్కున పుచ్చుకొని) ఈపండు నాకోసం తెప్పించినారా? మీరు చాలామంచివాళ్ళు. (అని యొలుచుకొని తినుచున్నాడు.)

ధన—నేను తినవలెనని ఆశపడి యెంతో మంచిపండు తెప్పించుకుంటే యీగిజిగాడుమధ్య యెగరవేసుకుని పోయినాడు. ఇతనికి చెవులుపోయినట్టే కళ్ళుకూడా పోయినట్టయితే బాగావుండును.

ఇందు—ఆహాహాహా! ఈశాపనార్థాలన్నీ వక్క అరటిపండు కోసమా?

ధన—నాకు యిష్టమయినది వక్క అరటిపండే.

విశా—ఇక్కడ దానితోక్కలువున్నవి. అవియిస్తునా?

ధన—కావలిస్తే ఆతొక్కలు నీవేతిను. నాకక్కరలేదు. నన్నందరూ వేళాకోళాలు చేస్తూవున్నారు. నేను విస్తరి విడిచిపెట్టి లేచిపోతాను. (అని లేవఁబోవుచున్నాఁడు.)

సామం—లేవకు. కూర్చోకూర్చో.

ధన—(కూరుచుండి బిగ్గరగా విజయవర్మతో) అరిటిపండు నిముషంలో మాయంచేసినావు.

విజ—పానకమా? ఏది తెప్పించినా తెప్పించ వచ్చును. ముందుగా యీ ఆడంగుల కేదియిష్టమో అది తెప్పిస్తే బాగావుంటుంది.

ధన—అహాహాహా! ఏదియెలాగువున్నాంనీమూలంగా మాకు కొంతవినోదంమాత్రం కలుగుతూవున్నది.

విజ—అమ్మీ! యింకా ఫదిచక్రకేళీపళ్ళు తెప్పించు. కొన్ని వీరికీ కొన్ని నాకూ ఉపయోగపడతవి.

చండి—చిత్తము. (అని పరుగెత్తుచున్నది.)

ధధ—చండీ! ఆగు. ఆగు. అర్ధరూపాయిలో నేను చక్రకేళీ అరిటిపళ్ళు వెయ్యడానికి యేర్పరుచుకోలేను. నేను నలుగురికీ నాలుగర్ధలకంటె యెక్కువ యివ్వను. తేవద్దు.

[చండి అరటిపండ్లఅత్తము చేతఁబట్టుకొని ప్రవేశించి పండ్లు విజయవర్మ చేతికిచ్చుచున్నది.]

విజ—(ఒక్కొక్కవిస్తరిలో రెండేసిపండ్లు వేసి) పనసతొనలా? అవీ తెప్పిస్తాను. అమ్మీ! యిందాకా నట్టింటబుట్టలో పెద్దపనసతొనలు చూచినాను. వాటిలో యిరవై తొనలు తీసుకొనిరా.

చండి—అవి ప్రశస్తమయిన తేనెపనసతొనలు. తొనవక్కంటికి డబ్బుఖరీదు. నిముషంలో తెస్తాను. (అని వెళ్ళుచున్నది.)

ధన—పనసతొనలా?

విజ—వీటిఖరీదుకూడా మీరేయిస్తామంటూవున్నారా? మీ ఔదార్యము నాకు యిదివరకే తెలిసింది. మీరు నాకుచేసిన గౌరవాలలో యిదివకటి. అవుదార్యంమాట అటువుండగా మీరుచేసే హాస్యంవల్ల వినోదంగావుండి నాకు జాము నిముషంగా ప్రొద్దుజరుగుతూ వున్నది.

[పనసతొనలతో చండిక మరల ప్రవేశించుచున్నది.]

ధన—చండీ! నేనుచెప్పేది బాగావిను. ఈ పనసతొనలూ పళ్ళూ చెవిటివాడు తెమ్మన్నాడు. వాటిఖరీదుకూడా చెవిటివాడే యిచ్చుకోవలెను. నేను యిందులో వక్కటితినను.

చండి—మాఅమ్మగారు యివన్నీ మీపద్దులోనే వేస్తారు. కావలిస్తే తరువాత మీరూ యీాయనా లెఖ్ఖచూచుకొని సరిపెట్టుకోండి.

విజ—అయ్యా! ఈరోజు నాకు మీసహపంక్తిని భోజనం లభించి నేను కృతార్థుణ్ని అయినాను. ఈయతిథి సత్కారము నేను మరవను.

ధన—మాయింటికంటె నీవు యముడియింటికి అతిథివైతే నాకు బహుసంతోషంగా వుంటుంది.

విజ—ఇదంతా మీ ఆశీర్వచనఫలం. దేవుడు మీకుకూడా అలాగే అనుగ్రహించవలెనని నామనస్ఫూర్తిగా ప్రార్థిస్తూవున్నాను.

సుబ్బం—అయ్యా! మీకీ బధిరత్వం పుట్టినప్పటినుంచీ వున్నదా మధ్య యేదయినా కారణంచేత వచ్చిందా?

విజ—లేదులేదు. పనిమీదనే వచ్చినాను. నాకు యిక్కడజరూరైన పనివున్నది.

ధన—ఆహాహాహా! మళ్ళీ ప్రసంగమారంభమయినది.

విజ—నేను యిక్కడకునచ్చిన పని బహుముఖ్యమైనది.

సుమం—చాలును. మీకథ నాకక్కరలేదు.

విజ—నామామగారు—కాదు నాకాయన మామవరుస అవుతాడు. ఆయన తన కూతురిని ఆచిన్నదానియిష్టం లేకుండా వక నిర్భాగ్యుడికిచ్చి వివాహం చెయ్యతలచుకున్నాడు. ఆవివాహం మాన్పించవలెనని నేను యిక్కడకు వచ్చినాను.

ధన—నీవు కావలసినంత సేపువాగు. నీమాటలు వినకుండా నేను భోజనం చేస్తూవుంటాను.

విజ—ఆచిన్నది అప్సరసవంటిది. ఆయన వివాహం చెయ్యదలచుకున్న వరుడు కేవలపశుప్రాయుడు. ఆపశుప్రాయుడునేను చెప్పిన తరువాతకూడా నామాట వినకపోతే, అతని రెండు చెవులూ మొదలంటా కోసివెయ్యవలెనని నిశ్చయించుకుని వచ్చినాను.

ధన—(పనసతొనలు దూరముగాత్రోయుచు) నీకు చెవులు కొయ్యడమంటే తృణప్రాయంగా వున్నది.

విజ—నేను హృదయపూర్వకంగా చెపుతూవున్నాను. అవిమీవే.

ధన—నావా?

విజ—నవ్వులాటకుకాదు. నేనది నామనస్ఫూర్తిగా చెప్పిన మాటే.

ధన—నీవు యిలాగు మోటతనంగా మాట్లాడుతావని మొదటిలోనే తెలిసి వున్నట్టయితే నిన్ను యీగదిలోకి రాకుండానే పడగెంటుదును. మీరంతా చూస్తూ వుండండి. నేను యీ అవమానం సహించేవాణ్ని కాను.

విశా—ఇందుముఖీ? మనము లేచి వెళ్ళి చేతులు కడుక్కుందామా? (విజయవర్మ తక్క అందరును లేచుచున్నారు. ఇందుముఖియు విశాలాక్షియు వెళ్ళుచున్నారు.)

విజ—భోజనాలయినవా?

ధన—నీదికాకపోతే నీవు మళ్ళీ ఆరంభించు. నీకేమి నీవు పొట్ట బద్దలయ్యేటట్టుగా చెడతిన్నావు. నాకు నాలుగుముద్దలైనా లోపలికిపో లేదు. (కొంచెమాలోచించి) చండీ! చండీ! వేగిరంయిలాగురా.

చండి—వచ్చినాను. పనియేమిటో చెప్పండి.

ధన—నీవు పరుగెత్తుకునివెళ్ళి మాభోజనాల కెంతయిందో పద్దువ్రాయించుకొనిరా. పో—ఓ చెవిటిమొద్దా! నీవు తిండి బహు బాగా తిన్నావు. ఇక డబ్బు యెలాగుయిస్తావో చూడవలెను.

చండి—వసంతసేనుడిచేత వ్రాయించుకొనివస్తాను.

(అని వెళ్ళుచున్నది.)

విజ—(ముందుకువచ్చి) మనం వెళ్ళకముందు సొమ్ము యివ్వ వలెను. చక్రకేళీపళ్ళకుకూడా మనం ఖరీదుయివ్వవలెను.

ధన—మనమేమిటి? చక్రకేళీపళ్ళకు నీవొక్కడవే యిచ్చుకో వలెను. అవి కావలెనని తెప్పించినది నీవేకాని నేనుకాదు.

విజ—నిశ్చయంగాకాదు. మొట్టమొదట నేనలాగుద్దేశించు కున్నాను. (సుమంత్రునిజూపుచు) ఈముసలాయనకు దానితో యేమీ పనిలేదు.

ధన—మాభోజనాలకు నేనుయిస్తాను. చక్రకేళీపళ్ళతోనూ పనసతొనలతోనూ నాకు జరూరులేదు.

విజ—మీరింతగా నిర్బంధపరుస్తూవున్నారుగనుక మీరన్నట్టే కానీయండి. ఇంకొకసారి మనమంతా కలిసి భోజనంచేసినప్పుడు పనస తొనల ఖరీదంతా నేనే యిస్తాను.

ధన—యేమిటీ?

విజ—నావద్ద సొమ్ము యెంతవున్నదో చూడవలెను. (అని మూటవిప్పిచూచి) ఈనాలుగణాలున్ను నాభోజనానికి మిగిలిన అణాన్నరా యీనడ్డన చేసినావిడకు యిస్తాను.

ధన—భోజనానికి మనిషివక్కంటికి యెనిమిదణాలు.

విజ—పూర్వములాగే వుండేదిగాని యిప్పుడు వస్తువులన్నీ ప్రియంకావడంచేత ప్రతిపూటకూటియింట్లోనూ నాలుగేసిఅణాలే పుచ్చుకుంటూవున్నారు.

ధన—(అర్ధరూపాయ చేతఁబట్టుకొని విజయవర్మకుచూపి) ఎనిమిదణాలు నీకు చెవులు వినబడకపోయినా కళ్ళు కనపడతవనుకుంటాను నీవు యెనిమిదణాలు యివ్వవలెను.

విజ—(ఆశ్చర్యముతో) ఆఁ ఏమిటీ?

ధన—నీవు యెనిమిదణాలు యివ్వవలెను.

విజ—మీరాదరణచేసి శ్రమపడడమేకాకుండా మీనాలుగణాలూ నా నాలుగణాలూ కలిపి యెనిమిదణాలూ మీరే యిస్తామంటూరా?

ధన—నీభోజనానికికూడా నేనుయిస్తానా? అయ్యా! మీరు న్యాయం విచారించండి. ఇదిగో యింటియజమానురాలు వచ్చింది.

[అప్పుడు పద్దుపట్టుకొని అన్నపూర్ణమ్మయు చండికయు ప్రవేశించుచున్నారు.]

ధన—అన్నపూర్ణమ్మా! ఆపద్దు అతనికిచూపించి భోజనానికి మనిషివక్కంటికినిమిదణాలని చెప్పు.

అన్న—అయ్యా! పద్దు.

విజ—అమ్మా! యీపుణ్యాత్ముఁడు నాకు సమస్తోపచారాలూ చెయ్యడమేకాకుండా నాకయిన సొమ్ముకూడా తానే యిస్తానంటాడు.

ధన—నేనా? నేనా? నీసొమ్ముకూడా నేనేయిస్తే నీకు యివేళ కడుపునొప్పిరాకుండా తిన్న అన్నం అరుగుతుందీ?

విజ—ఈసారి మేమంతా ఇక్కడ మళ్ళీ భోజనంచెయ్యడం తటస్థమయితే—నేనుచెప్పేది వినపడుతూవున్నదా?— అందరిసొమ్మూ నేనే నీకు—(అని లేచుచున్నాఁడు.)

ధన—లేచిపోక నేను చెప్పినమాట తిన్నగావిని మరీవెళ్ళు.

సుమం—ఇంతకంటె నీవు చెప్పదలచుకొన్నది వక కాగితం ముక్కమీద వ్రాసి చేతికిస్తే బాగావుంటుంది.

ధన—ఈచెవిటివాడికి చదవడం వచ్చునోరాదో యెవరికి తెలుసును?

సుమం—వక కాగితంమీదవ్రాసి, అసలు నీకు వ్రాతవచ్చినట్టు కనపరుతూ.

ధన—వ్రాసికనపరిస్తే బాగానేవుంటుంది. చిన్నతనంలో పంతులు నాకు వ్రాతతిన్నగా నేర్పినాడుకాడు. అయినాకానీ వ్రాస్తాను. చండీ! మంచి కలమూ కాగితమూ సిగాబుడ్డీ యిలాతీసుకొన్రా. నా పెళ్ళాం—ఆహాహాహా—నాపెళ్ళాం—ఆహాహాహా— వచ్చిందనికూడా నాబంధువులకు వుత్తరం వ్రాయువలెను.

విజ—నేను యెంతబతిమాలుకున్నా యితడు పుచ్చుకోకుండా వున్నాడుగనుక, ఓచిన్నదానా! యీసొమ్మంతా నీవేపుచ్చుకో.

(అని చండికకిచ్చుచున్నాఁడు.)

చండి—(పుచ్చుకొని) మీతల్లికడుపుచల్లగా మీరు వెయ్యేళ్ళు వర్ధిల్లవలెను—ధనపాలా! మీకు కావనసినవన్నీ ఆగూట్లోవున్నవి.

ధన—(పుచ్చుకొనివ్రాసి) అయ్యా! మీకు చదువవస్తే యిది చదవండి. (అని కాగితమును చేతికిచ్చుచున్నాడు.)

విజ—(పుచ్చుకొనిచూచి) "చెవిటిబాటసారికి"—ఇది యెవరిని వుద్దేశించి అన్నమాట? నిజంగా నాకు చెవుడే అనుకున్నా పెద్దమనిషి అయినవాడికి యిలా వ్రాయడం మర్యాదగావుంటుందా? నీవు వట్టి బుద్ధిహీనుడనుకో అప్పుడు "ఈలోకంలో వుండేవారిలోనెల్లా బుద్ధిహీనుడయినవానికి" అని నిన్ను వుద్దేశించి నేను వ్రాస్తే బాగావుంటుందా?

ధన—అదంత ముఖ్యమైనదికాదు. తరువాత చదువు.

(అని చేతితో చూపుచున్నాడు.)

విజ—"నీవుభోంచేసింది దారేపోయ్యేవారికోసంకాదు. వక మర్యాదాగృహస్థుచేయించిన వంటలో"—(ధనపాలునితో) ఆమాటే మొట్టమొదట యెందుకు చెప్పలేకపోయినారు? మొదట్లోనే మీరు నాకు చెప్పినట్టయితే పూటకూటివాళ్ళకిచ్చినట్లు డబ్బుయివ్వవచ్చి మీమనస్సుకు నొప్పికలుగ చెయ్యకపోదును.

ధన—కడతేరాచదవండి. (అని విజయవర్మచేయి పయికెత్తుచున్నాడు.)

విజ—"మనిషీవక్కంటికి అర్ధరూపాయి చొప్పున నేను నలుగురికి మాత్రమే భోజనానికి నిర్ణయించినాను. పిలవకుండావచ్చిన వాళ్ళకు విందువెయ్యడం నాకు ఆచారంలేదుగనుకనూ, నీవు పిలవకుండా వచ్చినవాడవుగనుకనూ, నీభోజనానికి నీవే యిచ్చుకొనవలెను. చిత్తగించవలెను. విధేయుడు ధనపాలుడు"—అంతేకద? సంతోషపూర్వకంగా యిస్తాను. (అని బట్టకొంగు మూటవిప్పి లెక్కచూచి) ఇవిగో ఫదణాలు. ఇందులో అర్ధరూపాయి నాభోజనానికి. రెండణాలు నావంతుకు నేను పుచ్చుకొన్న అరిటిపళ్ళకూ పనసతొనలకూను.

ధన—తక్కిన అరటిపళ్ళకూ పనసతొనలకూ యెవరుయిస్తారు.

విజ—(చండికతో) అమ్మా! నీకు యిందాకా యిచ్చినది నీవే పుచ్చుకో. (అని లేచి నడుచుచున్నాడు.)

చండి—ఈయన బహుధర్మాత్ముడు.

ధన—చండీ! ఈసొమ్మునీకు నామూలంగా వచ్చింది. నన్ను పొగడవలెను.

చండి—మీరుకూడా మంచిబహుమానంచేస్తే, ఆలాగే పొగుడుతాను. అమ్మగారు మీనిమిత్తం కనిపెట్టుకునివున్నారు. ముందుగా మీరు యివ్వవలసింది యివ్వండి.

ధన—మామగారూ! నాకునిద్రవస్తూవున్నది. వేగిరంవెళ్ళి పడుకోవలెను.

సుమం—ముందుగా సొమ్మిచ్చివెయ్యి.

ధన—సొమ్మా? దానికి తొందరలేదు. అన్నపూర్ణమ్మనన్ను బాగా యెరుగును.

సుమం—నీవు ఆయనను యిమ్మని అంతతొందర పెట్టినప్పుడు, నీదికూడా నీవు వెంటనే యిచ్చివెయ్యవలసినదే.

అన్న—ఆయనచెప్పింది బాగుంది. మనవ్యవహారం యిప్పుడే పరిష్కారం కావలెను.

ధన—ఇప్పుడే పరిష్కారం కావలెనేమి? అలాగైతే ముందు మీసత్రానికి మేము బాగానేవస్తాము. నాడబ్బు నీవు పుచ్చుకోవడం యిదే ఆఖరుసారి. తెలిసిందా? నేను యిప్పుడు యివ్వవలసింది నలుగురికీ నాలుగర్ధలు రెండు రూపాయలు. ఇవిగో పుచ్చుకో.

అన్న—(చేయిచాచి పుచ్చుకొని) ఇఖ పనసతొనలకు నాలుగణాలు అరిటిపళ్ళకు నాలుగణాలు వెరసి యెనిమిదణాలు రావలెను.

ధన—రెండురూపాయలూగాక యింకా యెనిమిదణాలా? ఈసారికి యిస్తాను. పుచ్చుకో. ఇకముందు యిలాగంటి వస్తువులు యెవరు తెమ్మంటారో వారే యిచ్చుకోవలెనుగాని నేను యివ్వను సుమా. (అని యిచ్చుచున్నాఁడు.)

చండి—అయ్యో! నాబహుమానము.

(అని చేయిచాచుచున్నది.)

ధన—చండీ! నీవువెళ్ళి దీనిపక్కగదిలో నాపరుపుదులిపి పక్క వేసిరా. కదలవేమి? నాకు నిద్రవస్తావున్నది. వేగిరంవెళ్ళి పక్కవేసిరా.

చండి—ఇతడు వట్టిపిసినిగొట్టు. (అని వెళ్ళుచున్నది.)

ధన—(లేచి వేళ్ళు లెక్కపెట్టుకొనుచు గదిలో తిరుగుచు) అబ్బో! రెండురూపాయలనరా? ఇంతసొమ్ము నేను ప్రతిసారీ ఖర్చు పెట్టలేను.

అన్న—నేను సెలవుపుచ్చుకుంటాను. (అని వెళ్ళుచున్నది.)

సుమం—ధనపాలా! నీతో మాట్లాడవలసివున్నది. నాతో కూడా నాగదిలోకి వచ్చి వక అరఘంటసేపు మాట్లాడివెళుతావా?

విజ—(లేచి ముందుకువచ్చుచున్నాఁడు.)

ధన—నేను యిప్పుడురాను. నాకు యింకా ఆకలితీరలేదు. మీరువెళ్ళండి. నేను యింకా వక అరఘంటసేపు యీగదిలోనేవుండి తరువాత వెళ్ళి యీపక్కగదిలోనే నాపరుపుమీద పరుంటాను.

విజ—(వారికి తెలియకుండ మెల్లగానడచి ధనపాలుని పడకగదిలోనికి పోవుచున్నాఁడు.)

ధన—మామగారూ! సెలవియ్యండి. నమస్కారము.

సుమం—దీర్ఘాయుష్యమస్తు! (అని లేచినడుచుచు తనలో) వీడా నాఅల్లుడు? వీడు వట్టిలుబ్ధాగ్రేసరచక్రవర్తి. తెల్లనారేలోగా

యీవివాహం తప్పించుకోవడానికి యేదయినా వుపాయం దొరికితే యితనికి యిదే ఆఖరు సెలవిచ్చి పంపివేస్తాను. నాకూతురికి యితని కంటె ఆచెవిటివాడే తగినవరుడుగా కనపడుతూ వున్నాడు. అతనికి వక్క చెవులులేవుకాని యితనికి బుద్ధేలేదు. (అని వెళ్ళుచున్నాడు.)

ధన—నామామగారు వట్టి బుద్ధిహీనుడుగా కనపడుతూ వున్నాడు. నేనట! తనతో అరగంటసేపు వంటరిగా మాట్లాడవలెనట! నా తెలివిచూస్తే, అతని మనస్సునకు ఆశ్చర్యం కలిగివుండవచ్చును. నేను యివన్నీ నాగదిలో పెట్టుకుని తింటాను. (అని మిగిలిన అరటి పండ్లను పనసతొనలను పిండివంటలను పోగుచేసి మూటకట్టుచున్నాడు.)

[అంతట చండిక ప్రవేశించుచున్నది.]

చండి—అయ్యా! మీపక్కవేసి వచ్చినాను. నేనువచ్చేటప్పుడు తనలోతాను "యీరాత్రి గదిలో సుఖంగా నిద్రపోవలెను" అనుకుంటూ మీచెవిటాయన మీగదిలోకి వెళుతూవున్నాడు.

ధన—(నోటిలోనున్న బూరెముక్క నమలి తొందరగా మింగి) ఈ చెవిటిగాడిదకొడుకు పొడుగునా నాకే—(కోపముతో పిడికిలిపట్టి) ముక్కుమీద వక్కగుద్దు గుద్దుతాను—(తలుపువద్దకు వెళ్ళి) కుక్కలకొడుకు తలుపు లోపలగొళ్ళెంవేసుకున్నాడు—(తలుపుగుద్దుచు బిగ్గరగా) ఓరిచెవిటివాడా! ఈగది నాదిరోయి. నాగదిలోనుంచి యివతలికిరా.

విజ—(లోపలనుండి) ఇక్కడ నిశ్శబ్దముగావున్నది. ఇఖ సుఖంగానిద్రపోవచ్చును.

ధన—(తలుపు గుద్దుచు) ఓహోయి! ఈలోపలిది నాపరుపు. లేచిరా. వేగిరలేచిరా. (అని మరింత బిగ్గరగా గుద్దుచున్నాడు)

చండి—అయ్యో! మీ చప్పుడువల్ల మీయింట్లో వున్నవాళ్ళ కందరికీ నిద్రాభంగం కలుగుతుంది.

ధన—నాకు పడుకోవడానికి పరుపులేనప్పుడు యితరులకునిద్రాభంగమైతే నాకేమి? కాకపోతేనాకేమి? నేను యిప్పుడు యీతలుపు బద్దలుకొడుతాను. (అని తలుపు కాళ్ళతోతన్ని చేతులతో గుద్దుచున్నాడు.)

విజ—గాలి మహా వేస్తున్నది. ఇది పాడురాత్రిగా వున్నది.

ధన—ఇది గాలికాదు. నేను నేను. తలుపులు బద్దలుకొడుతూ వున్నది. ధనపాలుడు. నాగది నాకువిడిచిపెట్టివేసి నీవు మరివకచోట చావు.

[అన్నపూర్ణమ్మ ప్రవేశించుచున్నది]

అన్న—ఇక్కడ యీచప్పుడంతా యేమిటి?

ధన—ఆచెవిటిముండాకొడుకు నన్ను వెలుపలపెట్టి లోపల గడియపెట్టుకున్నాడు.

అన్న—అయినాకానీ నీవలాగు తలుపుబద్దలుకొట్టకూడదు.

ధన—తలుపులు బద్దలవుతవని నాకేమీభయంలేదు.

అన్న—నీకు భయంలేదుకాని నాకువున్నది—ఓసీ చండీ! నీవు పోలీసుస్టేషనుకు వెళ్ళి వేగిరం వక కనిస్టేబిలును తీసుకునిరా.

విజ—ఇదంతాచూస్తే నేను దురదృష్టవంతుణ్నిగా వున్నాను.

ధన—అడుగో! అతడు లోపల మాట్లాడుతూవున్నాడు.

విజ—పగటివేళ నాచెవుడువల్ల అంతబాధలేదుగాని రాత్రివేళ యిటువంటి పరాయిస్థలంలో అపాయకరంగా వుంటుంది. నాచందుగా పెట్టెలో మూడువందల కాసులున్నవి. ఈ సత్రాలలో తలుపులు వూదితే యెగిరిపోతవి. దొంగలు లోపలచొరపడి నన్ను నిముషంలో

దోచుకుని పోవచ్చును. ఈచెవుడులో పిడుగులుపడుతూ వున్నా నాకు నిద్రిమెళుకువరాదు. నేను మంచం తలుపుదగ్గిరగా వేసుకుని యీ పిస్తోలితో——

ధన——(తలుపుదగ్గరనుండి ప్రక్కకు తొలఁగుచున్నాఁడు.)

విజ—గుళ్ళబారుపెట్టి మొట్టమొదట యీగదిలో అడుగు పెట్టిన వాణ్ని తలయెగిరి పోయేటట్టుగా కాలుస్తాను. యీగుండుదెబ్బ గోడలలోనుంచికూడా దూరిపోతుంది.

ధన——(మరింత వెనుకకు జరుగుచున్నాఁడు)

అన్న——ఈరాత్రి నీపరుపు యెలాగూరాదు. అది నిశ్చయం. ఇక గదిఆశ వదులుకొని కావలిస్తే యీబల్లమీదపడుకో.

ధన——నేను బల్లమీదపడుకోలేను. నావళ్ళు వొత్తుకుంటుంది.

అన్న——మాయింట్లో యీబల్లతప్ప మరియేమీలేదు. నీవు దీనిమీద పడుకునేదీలేనిదీ యిక్కడకూరుచుండి సావకాశంగా ఆలోచించుకుంటూవుండు. నేను వెళ్ళి పడుకుంటాను.

ధన——ఈరాత్రికి యీబల్లమీద పడుకుని చూస్తాను——చండీ! నాకు వకదుప్పటీ తలగడా తీసుకునిరా.

చండి——ఇవిగో అవి యిక్కడనేవున్నవి.

(అని యిచ్చుచున్నది.)

(ధన——పక్కవేసికొని పరుండి) ఈచెవిటివాడన్నట్లు యీ యింట్లో యెలాగంటి మనుష్యులువున్నారో తెలియదు. దొంగలు దాక్కొనివుంటారని విన్నాను. ఓహో! యెవళ్ళో వస్తూవున్నట్టున్నారు.

[వసంతసేనుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

ధన——ఆవచ్చేదియెవరు? ఓవసంతసేనా! నీవా? రా. మంచి సమయానికి వచ్చినావు.

వసం—ఏమి! ఏమి?

ధన—చెపుతాను విను. అతడు—అతడు—

వసం—అతడేమిటి?

ధన—అతని పిస్తోలుతలుచుకుంటే భయం వేస్తూవున్నదికాని లేకపోతే—

వసం—యేమిపిస్తోలు?

ధన—యేమీలేదు. అతణ్ని—అతణ్ని—అతనికి వినపడుతుంది మెల్లిగామాట్లాడవలెను. వకదుష్టుణ్ని నీకు యేమయినా యిస్తే తీసుకునివెళ్ళి గుఱ్ఱపుతబేలావద్దవున్న తూముకాలువలో పడవెయ్యగలవా?

వసం—అతడంతగా దుష్టుడైతే, ఆపని నేనుచెయ్యలేనుగాని నాతరఫున బలమైనమనుష్యులను యిద్దరిని తీసుకునివచ్చి వాళ్ళచేత చేయించగలను.

ధన—ఈఆలోచన దివ్యంగావున్నది. యేమిచెయ్యవలెనో చెపుతానువుండు. వాళ్ళను తీసుకునివచ్చి సిద్ధంగావుంచు. నేను దొంగ దొంగ అని కేకవెయ్యడంతోటే, ఆగదిలోవున్న దుష్టుణ్ని వెలుపలికి యీడ్చుకునివచ్చి మెత్తగాదంచవలెను. నీకు నేను యేమియిస్తానా?—ఈరోజున నాకువూరికే ఖర్చులే అవుతూవున్నవి.

వసం—ఏమిస్తారు?

ధన—నాకు సొమ్ములత్యంలేదు. పూర్తిగా వక్కరూపాయి యిస్తాను. నాలుగర్ధలు రెండురూపాయలు భోజనానికి. అర్ధరూపాయి పళ్ళకు. వకరూపాయి తూము కాలువలో పడవెయ్యడానికి. అబ్బో! యివేళ మూడు రూపాయలన్నర ఖర్చా?

వసం—అంతకుతక్కువైతే. నేనాపనికి వప్పుకోను.

ధన—అతను నాస్థలం ఆక్రమించుకొన్నాడు; నాభోజనం తన పొట్టను పెట్టుకున్నాడు; నాపరుపు కడతేర్చినాడు. పోనీ డబ్బుపోతే

పోయింది. రూపాయి యిస్తాను. పెద్దమనిషిని నామాటనమ్ము. పని చెయ్యడంతోటే తెల్లనిరూపాయి తెచ్చి నీచేతులో పెడుతాను.

(అని యేమో యాలోచించుకొనుచున్నాఁడు)

వసం—ముందుగా రూపాయి చేతులోపడితేనేగాని పనిజరగదు నేను యిందులో తటస్థంగావుండి పయివాళ్ళచేత చేయిస్తాను. వాళ్ళ యిద్దరికీకల్లుకు చెరివక పావలా యివ్వవలెను. పనిజరగడంతోటే వాళ్ళు వక్కపిట్టకు కనపడకుండా మాయమైపోతారు. తక్కిన అర్ధరూపాయీ నేను పుచ్చుకుంటాను.

ధన—సరే. డబ్బుపోయినా యెలాగయినా నాపగతీర్చుకుంటే నేగాని నామనస్సుకు విశ్రాంతివుండదు. నీవీ రహస్యం యెక్కడాబయల పెట్టకూడదు సుమా.

వసం—వకరిదగ్గిరమాటలు వకరిదగ్గిర నేను యెప్పుడూ చెప్పను అసలు నాస్వభావమే అటువంటిదిగాదు. ఈపని యెవరుచేసినారో బ్రహ్మకు తెలియనియ్యను.

ధన—నేను పడుకుని నిద్రపోతూవున్నట్టు నటిస్తాను. నేను యిందులో యేమీయెరగనట్టు వుండవలెను. ఇదిగో రూపాయ, మహా మంచిరూపాయ. (అని యిచ్చుచున్నాఁడు.)

వసం—పయికి మంచిదిలాగే కనపడుతూవున్నది. చెల్లుతుంది గద? నేను వెళ్ళివస్తాను. (అని వెళ్ళుచున్నాఁడు.)

ధన—ఇప్పుడు నేనా చెవిటిపెద్దమ్మవారిపని పట్టిస్తాను. అయినా కానీ నేను యిక్కడ పరుండి నిద్రపోతూవున్నట్టు నటిస్తూవుంటాను. ఏమీయెరగనట్టువుండి చెవిటివాడు తూముకాలవలో ప్రవేశించడంతోటే నేను మెల్లిగా నాగదిలో ప్రవేశిస్తాను. (అని బల్లమీదపరుండి కన్నులుమూసికొని) తూము కాలువలో పడ్డప్పుడు చెవిటివాడికి

ఖ్యెంతకోపంవస్తుందో! గొంతుక బద్దలయ్యేటట్టు అరిచినా నేను సహాయం చెయ్యను. అత నాతూముకాలువలోనుంచి తనంతటతానే లేచి రావలెను. ఇందులో పాపంయేమీలేదు. ఓరిచెవిటిపెద్దమ్మా! నామీద కోపంవస్తే నీవు నన్ను యేమిచెయ్యగలవు? నీవన్నట్టు చెవులు మొదలంటా కోస్తావాయేమిటి! ఇక్కడితో యిలాగంటిపనులు ముందు యెప్పుడూ చెయ్యకుండా నీకుబుద్ధివస్తుంది. లోపల చెవిటివాడు నిద్రపోయిందాకా వూరుకుండి, అప్పుడు దొంగ దొంగ అని కేకవేసి మావాళ్ళకు సాజ్ఞచేస్తాను. అటుతరువాత నేను గుర్రుపట్టి పడుకుంటే. అందరూ నన్ను నిర్దోషి అనుకుంటారు. చెవిటిముద్దా? ఈరాత్రి బట్టలుతడిసి గుర్రపుసాలవద్ద మురిగికాలువలో సుగంధం అనుభవిస్తూ హాయిగా నిద్రపోతావులే. లోపలచేరి మెత్తగా నాపరుపుమీద శయనించడంకాదు. వకవేళ నామీద ఫిర్యాదుచేసి రుజువుపరిచినా, స్వసంరక్షణార్థం చేసినానని చెప్పి తప్పించుకుంటాను. ఫర్వాలేదు.

[ఈప్రసంగము జరుగుచుండగా విజయవర్మ తలుపుతీసికొనివచ్చి ధనపాలుడుపెట్టుకొన్న దీపము పట్టుకొని వెళ్ళిపోవుచున్నాడు.]

ధన—(కన్నులు తెఱచిచూచి) అయ్యో! గాలిలేకుండానే దీపమారిపోయింది! నాకు చీకట్లో భయంవేస్తూవున్నది. ఇక్కడ వంటిగా వుండలేను. అదుగో చెవిటివాడి గదిలో తలుపుసందునుంచి దీపం కనుపడుతూవున్నది. వెళ్ళిచూస్తాను. (అక్కడకువెళ్ళి) తలుపుకూడా తీసివున్నదే. లోపలికివెళ్ళుదునా? పిస్తోలువుచ్చుకుని కాలుస్తాడేమో! ముందుగా తొంగిచూస్తాను. అతడు కొంచెం కదలగానే దొంగలు దొంగలని కేకలువేస్తాను. (అని తొంగిచూచి) లోపలయెవరూలేరు. అతను యెక్కడికో వెళ్ళిపోయినాడు. అతను దొంగయివుండును. ఇంట్లోవాళ్ళవస్తువులు యేమయినా యెత్తుకుని పారిపోయినాడేమో!

నారూపాయీ మురికికాల్వా అన్నీ వ్యర్థమయిపోయినవి. అతడు తప్పకుండా దొంగయివుంటాడు. దొంగయితే వెళ్ళేటప్పుడు యేమీ యెత్తుకు పోకుండా వుండడు. ఇఖ నేను దొంగలని కేకలువేసి యింట్లో వాళ్ళను లేపుతాను. (అని గదిలోచేరి "దొంగ" "దొంగ" అని బిగ్గరగా అరచుచున్నాఁడు.)

[అప్పుడు వసంతసేనుఁడును, ఇద్దఱు మనుష్యులును ప్రవేశించుచున్నారు.]

వసం—అదుగో ఆగదిలోవున్నాడు. అతడు యేమన్నా వినిపించుకోక గట్టిగా పట్టుకుని తిన్నగాతీసుకునివచ్చి తూముకాలవలలో పడవేసి కాలికొద్దీ దూటండి.

మను—లేళ్ళలాగు పరుగెత్తుతాము. (అని గదిలోనికి వెళ్ళుచున్నారు.)

ధన—ఇంట్లోఅంతా చచ్చిపోయినారాయేటి? యెంత కేకలు వేసినా వక్కరూరారు. ఓరిదొంగలర్రో. (అని కేకవేయుచున్నాఁడు.)

వసం—ఇఖ నేనువెళ్ళిపోతాను. వాళ్ళాపనిచేస్తారు.

(అని వెళ్ళుచున్నాఁడు.)

మను—(ధనపాలుని పట్టుకొనుచున్నారు.)

ధన—ఇదేమిటి? మీరుపట్టుకోవలసింది నన్నుకాదు. ఆమనిషి వేరేవున్నాడు.

మను—మనపని మంచచేతాము. (అని యిద్దఱును ధనపాలుని పట్టుకొని చేతులమీాద నెత్తుకొని వెలుపలకు వచ్చుచున్నారు.)

ధన—దొంగలు. నిజంగానేదొంగలు. చంపిరి చంపిరి.

(అని యరచుచున్నాఁడు.)

[అప్పుడు దీపముపట్టుకొని సుమంత్రుఁడును, అన్నపూర్ణమ్మయు, చండికయు, ప్రవేశించుచున్నారు.]

అన్న—ఈ అల్లరంతా యేమిటి?

సుమం—నా కూతురిని యెవరో దుర్మార్గులు యెత్తుకుని పోయినారు.

ధన—మీరు నన్ను యిలాచెయ్యడం ధర్మంకాదు. వదలండి.

[విజయవర్మ ప్రవేశించుచున్నాఁడు.]

విజ—(ధనపాలునితో) అయ్యా! మీరనుగ్రహపూర్వకంగా నాకోసం వుద్దేశించిన మురికికాలువలో మీ కేప్రవేశంకాకుండా మిమ్మలిని రక్షించడానికి వచ్చినాను. మీలోమీరు చేసుకున్న ప్రసంగమంతా నేను బాగావిని మీవుద్దేశం పూర్ణంగా గ్రహించినాను. మీరిప్పు డాచిన్నదాన్ని వదదిపెట్టనయినా వదిలిపెట్టవలెను. లేదా నాతో దెబ్బలాటకయినా రావలెను.

ధన—నేను దెబ్బలాటకు రాను.

సుమం—నాకూతురు యెక్కడవున్నది?

ధన—యేమిటి? నీవు చెవిటివాడవు కానేకావాయేటి?

విజ—కాను. నేను చెవిటివాణ్ని కాను. నన్ను నీవు యిప్పుడు యేమిప్రశ్నలడుగుతావో అడుగు. అన్నిటికీ జవాబులుచెప్తాను.—(సుమంత్రునితో) అయ్యా! మీకొమార్తె యిక్కడనేవున్నది. ఆ చిన్నది తన చెలికత్తెతోకూడా నాదగ్గిరకువచ్చి నన్ను వివాహం చేసుకోవడానికి వప్పుకున్నప్పటికీ మీరు అనుమతి యిచ్చేదాకా పాణిగ్రహణంచెయ్యటానికి నేనంగీకరించలేదు.

[అప్పుడిందుముఖియు విశాలాక్షియు ప్రవేశించుచున్నారు.]

విజ—(ధనపాలునితో) ఏమయ్యా! మీమాటయేమిటి? నేను చెప్పినపనులు రెండింటిలో వక్కటి వెంటనే చెయ్యవలెను. యేదిచేసేదీ వేగిరం చెప్పండి.

ధన—ఇప్పుడు నేను నిజం చెప్తాను. నాయందు గౌరవం లేకుండా యీ చిన్నది నన్ను యెగతాళీచేసి మాట్లాడడానికి మొదలు పెట్టింది. ఇటువంటి అలక్ష్యపు మనిషిని పెళ్ళాడడం నాకు యెంతమాత్రమున్ను యిష్టంలేదు. అయినా యిప్పుడు నేను యీచిన్నదాన్ని వద్దంటే ముసలాయన ఖర్చులన్నీ తెమ్మంటాడేమోనని కాని లేకపోతే—

సుమం—నీకాసంకోచం అక్కరలేదు. నిన్ను క్షమించి నేను ఖర్చులన్నీ వదిలిపెడుతాను. బుద్ధిహీనుడికి పిల్లనియ్యడంకంటె ఖర్చులు వదులుకోవడమే వుత్తమం. ఈవిజయవర్మ తగినవరుడయినట్లు స్థిరపడితే—

విజ—నేనర్హుణ్ణయినసంగతి మీకు తెలిసేటట్టు చెయ్యడానికి ప్రియత్నంచేస్తాను. ప్రవర్తనవల్ల నాయోగ్యత మీకు కనపరచడానికి నాకవకాశం కలుగచేసినందుకు చాలా సంతోషంగావున్నది. ఓధనపాలా! నాయోగ్యతచేతకంటె నీబుద్ధిహీనతవల్లనే నాకీలాభం కలిగింది కాబట్టి రాత్రిఅయిన భోజనపుఖర్చులన్నీ నేనేయిస్తాను.

ధన—పనసతొనలఖరీదూ అరిటిపళ్ళ ఖరీదూ కూడానా?

విజ—అన్నీ యిస్తాను. అంతేకాకుండా నాపెళ్ళినాడు నిన్ను విందుకుకూడా పిలుస్తాను.

ధన—ఇప్పుడు నాకు బహుసంతోషంగావున్నది. నీయందు నాకు మనస్సులో యేమీ ద్వేషంలేదని చూపించడానికి నీవెన్నిమాట్లు

పిలిస్తే అన్నిమాట్లూ భోజనానికి వస్తూవుంటాను. అంతేకాకుండా— నేను యిప్పుడు యేమి చెప్పబోయినానూ?— జ్ఞాపకంవచ్చింది. నేను చెప్పను. చెపితేమీరంతా నవ్వుతారు. ఆహాహాహా! ఇందులో యెవరికి యెవరు యేమి అపకారంచేసినా అదంతా యిప్పుడు చెప్పవచ్చిన సంగతిని నేను మరచిపోయినట్టే మరిచిపోయి యెవరియిళ్ళకు వారు సంతోషిస్తూ వెళ్ళుదాము.

[అందఱును నిష్క్రమించుచున్నారు.]

మోడరన్ ప్రెస్, కలర్ ప్రింటర్స్ & బాక్సు మేకర్స్, రాజమండ్రి.

పునర్మ్మరణప్రహసనము

గ్రంథకర్త:

కందుకూరి వీరేశలింగము పంతులు

★

ప్రకాశకులు:

హితకారిణీ సమాజము,

రాజమహేంద్రవరము

1950

 [వెల రు 0-6-0

పునర్మరణప్రహసనము

ఇందు వచ్చు పాత్రములు.

దృఢవ్రతుఁడు—మృదుభాషిణియొక్క భర్త.
సాహసవర్మ—మనోరంజనియొక్క ప్రియుఁడు.
మాధవుఁడు—సాహసవర్మయొక్క సేవకుఁడు.
చండశాసనుఁడు—మనోరంజని తండ్రి; మృదుభాషిణియన్న.
దంభప్రియుఁడు—చండశాసనుని మిత్రుఁడు.
సుబలుఁడు—దృఢవ్రతుని సేవకుఁడు.
మృదుభాషిణి—దృఢవ్రతునిభార్య; మనోరంజనిమేనత్త.
మనోరంజని—సాహసవర్మయొక్క ప్రియురాలు.
జానకి—మృదుభాషిణియొక్క పరిచారిక.

---

౧. రంగము—రాజమహేంద్రవరములోని సాహసవర్మ యిల్లు.

[నెత్తిమీఁద పెద్దవెదురుపేళ్ళబుట్ట పెట్టుకొని మాధవుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మాధ—(బుట్ట క్రిందదింపి మూతతీసి) నాకు యింతేచాలును. ఇది మహాపెద్దబుట్ట. ఈబుట్టలో వకమనిషి కాళ్ళుముడుచుకొని హాయిగా పరుండవచ్చును. ఈబుట్టనిండా కావలసినన్ని వస్తువులున్నవి. ఈమూాల రెండుకుంచాలబియ్యము వున్నవి. వాటిపక్కను చింత పండూ, వుప్పూ, మిరపకాయలూ, అన్నీవున్నవి. ఈసరుకులతో

బజారులో మంచిదుకాణం పెట్టవచ్చును. ఇవన్నీ మాజానకికి పంపుతాను. ఇంతవిలువగలిగిన యీవస్తువులతోనే దానిమనస్సు కరుగక పోయినట్టయితే, యిఖ దానిమనస్సు దేవుడు నల్లరాతితో చేశాడని చెప్పవలెను.

[అప్పుడు సాహసవర్మ ప్రవేశించుచున్నాఁడు.]

సాహ—హాహాహా! నాకు బహుసంతోషంగావున్నది. చివరకు ఆచిన్నది వున్నచోటు కనుక్కున్నాను. ఏమీ! మాధవా! నీవు యిక్కడనే వున్నావా?

మాధ—యిక్కడనే వున్నానండి.

సాహ—మాధవా! నీకు శుభవార్త చెపుతాను. అదృష్టవశంచేత నాకు ఆవిడెవున్నచోటు తెలిసింది.

మాధ—మనోరంజని వున్నచోటేనా? ఎట్లా తెలిసింది?

సాహ—నాప్రియురాలు వకయింట్లో గదికిటికీలో కూర్చుండి వుండఁగా వెలపలనుంచి చూచినాను.

మాధ—మీరాయింట్లోకి వెళ్ళలేకపోయినారా?

సాహ—వెళ్ళలేదు. నాప్రాణపదమయిన వస్తువుమీద కన్ను వేసినాను. ఇఖ దాన్ని సాధించితెచ్చే వుపాయాలన్నీ నాఅదృష్టదేవత చేతులోవున్నవి.

మాధ—మంచిదానిచేతులలోనే వున్నవి. మీకోరికతీర్చడానికి అంతకంటె మంచివారు యెవరూ నాకు కనపడరు. అయ్యో! నామాటవిని మీరు యీవృథాప్రయత్నం మానివెయ్యండి. మీరు వకస్నేహితునియింట్లో రెండుమూడు పూట్లాచిన్నదాన్ని చూచి మారుపేరుతో వుత్తర ప్రత్యుత్తరాలు జరిగిస్తూవున్నారు—

సాహ—ఈసంగతి నాపినతండ్రిగారయిన కేశవవర్మగారికి తెలిసిపోతుందేమోనన్న భయంచేత మారుపేరుతో పుత్తరాలు వ్రాయవలసివచ్చింది. నాప్రియురాలితోనయినా నానిజమైనపేరు నమ్మిచెప్పడానికి నాకుధైర్యం చాలకుండావున్నది. తనతో చెప్పకుండా నేను యిటువంటిపనులు చేస్తూవున్నానని తెలిస్తే చిన్నాయనగారు తన ఆస్తిలో నాకు చిల్లిగవ్వయినా యివ్వరని నీకూ తెలుసును. ఆయన పెద్దలయినారు. ఇఖ చాలాకాలం జీవించరు. అంతధనం పూరికే పోగొట్టుకోరాదు.

మాధ—అవును. పోగొట్టుకోరాదు. త్రివిక్రమవర్మా! మీనిజమయిన పేరుకంటె మీరు యిప్పుడు కొత్తగాపెట్టుకున్న యీపేరే మీకు బాగావున్నట్టు నాకు తోస్తూవున్నది. మీరువ్రాసిన పుత్తరాలు మీమనోరంజనియొక్క దాసీది కనిపెట్టి వాటినితీసుకువెళ్ళి ఆమెతండ్రికి యిచ్చింది. అందుమీాద అతడు ఆచిన్నదాన్ని మీకు కనపడకుండా యెక్కడికో బంధువులయింటికి పంపివేసినాడు. ఇంతటితోనైనా మీప్రయత్నం మానుకోండి.

సాహ—నేను మానను. ప్రాణపదమయిన నాప్రియురాలు యెక్కడవున్నదో ఆస్థలం కనుక్కున్నతరువాతకూడా ప్రయత్నం మానుకోవడానికి నేను బుద్ధిహీనుణ్ననుకున్నావా యేమిటి? నీకు చెప్పడానికి యింతకంటె మంచిఆలోచన తోచకపోయినట్టయితే, యీ విషయంచాలించి యేమయినా మరివకసంగతి మాట్లాడు. ఆబ్రహ్మరాక్షసిబుట్ట యిక్కడికి యెందుకుతెచ్చినావు.

మాధ—అదా? అది మహారహస్యం. పరమరహస్యం. అయినా కానీ మీరహస్యాలన్నీ నాతో చెపుతూవున్నారు గనుక మీకు వినడానికి యిష్టంవుంటే నారహస్యంకూడా మీతోచెపుతాను.

సాహ—తప్పకుండావింటాను. చెప్పూ చెప్పూ.

మాధ—నాకు వకవేలువిడిచిన మేనమామ అవుతాడు. అతను బజారులో చిల్లరదుకాణం పెట్టుకుంటూ నెల్లాళ్ళకిందట పెళ్ళామూ బిడ్డలూ యెవరూలేకుండా చచ్చిపోయినాడు. అతనితాలూకు వస్తువులన్నీ మేము నలుగురం పంచుకున్నాము. నావంతుకువచ్చిన వస్తువులన్నీ నేను యీబుట్టలోవేసి తెచ్చుకున్నాను. యీబుట్టపాళంగా యిందులోవున్న సరకులన్నీ నేను పెళ్ళాడడానికి ప్రయత్నంచేస్తూవున్న మాజానకికి పంపించడాని కాలోచిస్తూవున్నాను. అదివకరియింట్లో పనిలోవున్నది. అక్కడికి పంపవలెను.

సాహ—యెవరియింట్లో?

మాధ—గోదావరివడ్డున నీళ్ళలోకివున్న పెద్దమేడయింట్లో.

సాహ—ఏమి? కిటికీలకు పచ్చరంగువేసిన ఆ పెద్దమేడ యింట్లోనేనా?

మాధ—ఆయింట్లోనే. అక్కడ పనికత్తెగావున్నది.

సాహ—ఓహోహోహో! నాకు పరమసంతోషంగావున్నది. (అని చప్పటలు చరచుచున్నాడు.)

మాధ—మీసంతోషంచూస్తే యిందుతోకూడా పంపించడాన్ని మీరు నాపెళ్ళానికి వక చీరెకూడా కొనిపెట్టేటట్టు తోస్తుంది.

సాహ—కాదుకాదు. నేను వకసంగతి ఆలోచిస్తూవున్నాను.

మాధ—మీకు యేదో గొప్పఆలోచనే పుట్టినట్టున్నది.

సాహ—(చేయిపయికెత్తి) ఈ నాలుగురూపాయలూ చూచినావా?

మాధ—చూచినాను. అవి మీచేతులలోనుంచి నాచేతులోకి వస్తవికాబోలును.

సాహ—నీవు వక్కపనిచేస్తే అలాగేవస్తవి. యీనరకులకు బదులుగా నన్నే యీబుట్టలోపెట్టి ఆయింటికి పంపించు. నాప్రాణనాయకురాలయిన మనోరంజనివున్నది ఆయింట్లోనే.

మాధ—మిమ్మలిని పంపిస్తే జానకి యేమనుకుంటుందో?

సాహ—యేమనుకుంటేయేమిలే. యీబుట్టలో యేమివున్నవో వివరంగావ్రాసి ఆచీటి దీనికంటించు. వేగిరం నన్ను ప్రయాణంచేసి పంపించు. అక్కడకు వెళ్ళిన తరువాత యెవరితోను చెప్పకుండా వుండడానికి చేతులో రెండురూపాయలుపెట్టి మీజానకిని నేను సమాధానం చేసుకుంటాను.

మాధ—అలాగయితే యిందులో మిమ్మలినిపెట్టి పయినికట్టడానికి రెండుతాళ్ళు యిప్పించండి లోపలికివస్తాను.

(ఇద్దఱును నిష్క్రమించుచున్నారు.)

———

౨. రంగము—సృధవ్రతుని యిల్లు.

[గోకలిచేతఁబట్టుకొని రోటిముందు నిలుచుండి మృదుభాషిణియు, మనోరంజనియు, ప్రవేశించుచున్నారు.]

మృదు—అమ్మాయీ! మనోరంజనీ! నీవదేధ్యానంగా వూరికే విచారిస్తూ కూర్చోక యేదయినాపని చేస్తూవుంటే పనిసందడిలో విచారం మరిచిపోతావు.

మనో—మరిచిపోవడంకూడానా? నేను యెప్పుడూ మరిచిపోను. నేను విచారంగానే వుంటాను. అత్తా! నేను వకటి చెపుతానువిను. నన్ను యీప్రకారంగా నీవు వోదార్చడానికి ప్రయత్నంచెయ్యడం యెంతమాత్రమూ బాగావున్నదికాదు.

మృదు—నేను మంచివుద్దేశముతో నీమేలుకోసరమే చేస్తూవున్నాను. నీతండ్రికూడా మంచివుద్దేశముతోనే చేస్తూవున్నాడు.

మనో—అవునవును. మీరన్నీ నామేలుకోసమే చేస్తూవుంటారు. మాసవతితల్లి నాకుతిన్నగా అన్నపెట్టకుండా మాడుస్తూ అదీ నామేలుకోసరమేనని చెప్పేది. ఇటువంటి మేళ్ళంటే నాకు తలనొప్పివస్తుంది.

మృదు—చుట్టాలయింటికి వెళ్ళినప్పుడు యెప్పుడో వక్కమాటు చూచినంతమాత్రంచేత వూహాపేహా యెరగని వక చిన్నవాణ్ని మోహించి అతనితో వుత్తరప్రత్యుత్తరాలు జరపడం బాగావున్నదేమో ఆలోచించుకో.

మనో—బాగావుండడంయేమిటి? ప్రేమా వుత్తరప్రత్యుత్తరాలూ యేమీలేకుండా డబ్బుకోసం పెద్దవాణ్ని పెళ్ళిచేసుకుని తరువాత పోట్లాడుతూవుంటే బాగావుంటుందా?

మృదు—(తనలో) ఇదినన్ను యెత్తిపొడుస్తూవున్నది. (బిగ్గరగా) చాలించు, ఈప్రసంగం చాలించు—

మనో—త్రివిక్రమవర్మవద్దనుంచి వుత్తరంకోసం యెదురుచూస్తూ తోటలో తిరుగుతూవుండి వుత్తరం రావడంతోటే నామనసుకలిసిన చెలికత్తెలను నలుగురిని దగ్గరవుంచుకొని చదువుతూవుంటే యెంతో హాయిగావుండేది. అప్పుడు నాసంతోషం చూచి చెలికత్తెలందరూ తమకటువంటి భాగ్యంలేకపోయినదిగదా అని విచార పడేవారు. అటు తరువాత వకనాడు నాచెలికత్తెలలో వకదానికీ నాకూ మాటామాటా వచ్చి, అదిపోయి నాగుట్టంతా నాసవతితల్లియొక్క దాసీదానితో చెప్పింది. అదిపోయి నాసవతితల్లితో చెప్పగా, ఆవిడే ప్రోత్సాహపరిచి నాతండ్రిగారికి చెప్పించింది. ఆరోజునయింట్లో యేమిగడబిడ! యేమి

అల్లరి! కేకలతో యింటిమీద పెంకులు నాలుగూయెగిరి పోయినవి. నేను వెళ్ళేస్థలమయినా త్రివిక్రమవర్మకు తెలియచెయ్యడానికి అవకాశంలేకుండా, ఆకస్మికంగానన్ను యిక్కడకు యీడ్చుకునివచ్చి పడవేసినారు. పదహారేళ్ళచిన్నదాన్ని నన్ను నిష్కారణంగా యిలాగుక్షోభ పెట్టడంకంటె క్రూరకృత్యం లోకంలో యేదీవుండదు. నీవు యిన్ని నీతులు చెపుతావుగాని, పాపం నీపెనిమిటి విషయమయి నీవు యెందుకు క్రూరంగా నడుస్తూవుంటావో చెప్పు.

మృధు—నీవుయిప్పుడు క్రూరత్వమనేది ఆయనకు తగినంత వివేకంలేకపోవడం వల్ల తటస్థమవుతూవున్నది.

మనో—వివేకంలేకపోవడమూ గివేకంలేకపోవడమూ నాకుయేమీకనపడడం లేదు. ఆయన యేజోక్యమూ కలుగ చేసుకోకుండా యెవరువచ్చినా మాట్లాడుతూ ఋషిలాగు యెప్పుడూ పురాణాలు ముందుపెట్టుకొని చదువుకుంటూ కూర్చుంటాడు.

మృదు—ఇంటిజోక్యం యెంతమాత్రమూ కలుగచేసుకోకుండా వచ్చినవారితో టల్లా మాట్లాడుతూ వుండడమే పెద్దఅవివేకము. చిల్లరవిషయాలలో కూడా మన దాసీముండవంటిది వచ్చి ఆలోచన అడిగినా షొమ్మనికోపపడక యేదో చెపుతూవుంటారు.

మనో—పాపం. ఆయన ధర్మరాజువంటివాడు.

మృదు—అందుచేతనే ఆయనను లోకువచేసి మనదాసీది జానకి కూడా మాటమాటకూ ఆయనదగ్గరకువెళ్ళి యేదోవకటి అడుగుతూ వుంటుంది. అలానెత్తిమీద యెక్కించుకోవడంచేత నామాటంటేలక్ష్యం లేకుండా అదినాతో సమానంగా వుండడానికి ప్రయత్నంచేస్తూ వుంటుంది. నేనుగాజులు తొడిగించుటకుంటే అదీగాజులు తొడిగించుకుంటుంది, నేను కొప్పులో పువ్వులుపెట్టుకుంటే, అదీపువ్వులు పెట్టుకుం

టుంది; నేనురంగుచీర కట్టుకుంటే అదీకట్టుకుంటుంది. ఇంటికయిన మగ వాడు దానితో చనువుగా మాట్లాడుతూ యేదడిగినా లేదనకుండా చేస్తూవుంటే. అదియేలాగంటి కోరికలు కోరుతుందో నాకు యెలా తెలుస్తుంది?

(తనలో నేమోయనుకొనుచు దృఢవ్రతుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

దృఢ—రేపు యేకాదశి వుపవాసంచేసి రాత్రిజాగారం చెయ్య వలెను. ఓసీ! యింట్లో యేమిచేస్తున్నావు?

మృదు—ప్రాణేశ్వరా! ప్రొద్దున్న జానకివిషయం అంతదూరం చెప్పినతరువాత యేమీ చెయ్యకుండా యిలాగు నెమ్మదిగావచ్చి నాతో మాట్లాడడానికి మీమనస్సు వప్పిందా?

దృఢ—అవును. నీవుప్రొద్దున్న యేమిటో చెప్పినావుగాని, అది యేమిటో నాకు జ్ఞాపకంలేదు.

మృదు—తనకూతురిని తీసుకుని నాసవితన్నగారు చండశాసనుడుగారు కూడా యిక్కడకు వచ్చియున్నారు. నేను యిప్పుడుమీతో పోట్లాడకూడదు. నేను మీతో నేటివుదయాన్న చెప్పినసంగతే మరిచిపోయినారుగా!

దృఢ—నాప్రాణేశ్వరీ! నిజంగానే మరిచిపోయినాను. నేను నీవు చెప్పే మంచిసంగతులుమాత్రమే జ్ఞాపకంవుంచుకుంటాను.

మృదు—మీమంచితనంచూస్తే నాకు వళ్ళుమండుకుపోతూ వున్నది. మీవుపేక్షవల్ల నామనస్సుకు యెంతైనా నొప్పికలుగుతూ వున్నది.

దృఢ—నేను బుద్ధిపూర్వకంగా యెప్పుడూ నీమనస్సుకు నొప్పి కలిగించలేదు. నీవిషయమయి నాకు వుపేక్షలేదు. నేను యెప్పుడూ నిన్నే తలుచుకుంటూవుంటాను. అమావాస్యనాడు రాత్రిభోజనంలేదు.

[జానకి ప్రవేశించుచున్నది.]

జాన—అమ్మా! ఆవిడే—

దృఢ—అయ్యో! మరచిపోయినాను. నేను పుదయాన్న బజారుకు వెళ్ళినప్పుడు నీకోసం బొట్టుపెట్టెకొన్నాను. ఓప్రాణేశ్వరీ! అదిగో చూచినావా?

మృదు—మీరుచేసినపనికి యీముష్టిపెట్టె యిస్తే నాకోపం పోతుందనుకున్నారా యేమిటి? (కిటికీతలుపు తీసి) మీరుయిచ్చిన వస్తువు యెక్కడదాస్తానో చూడండి. (అని కిటికీలోనుండి గోదావరిలో పడవేయుచున్నది.)

జాన—(తనలో) మాణిక్యంవంటి పెట్టెపారవేసింది. నాప్రియుడు కూడా నాతో వివాదపడి యిలాగంటివస్తువుయేదయినా నాకోపం తీరడానికి బహుమానం పంపిస్తే బాగావుండును. నేనుమాత్రం గోదావరిలో పడవెయ్యనూ?

మృదు—నేను యేమిచేసినానో చూచినారా?

దృఢ—చూచినాను. బొట్టుపెట్టె కిటికీలోనుంచి గోదావరిలో పారవేసినావు.

మృదు—అందువల్ల మీకేమీ విచారంకలగలేదా?

దృఢ—యెందుకు కలుగుతుంది? నీవస్తువు నీవు పారవేసుకుంటే నాకేమి? యెవరివస్తువువారు మనసువచ్చినట్టు చేసుకోవడానికి ప్రతివారికీ స్వతంత్రంవున్నది.

మృ—పయికి మంచివారివలెనటిస్తూ మీరు నన్ను యెంత క్షోభయినా పెడుతూవున్నారు. ఏమయినాఅంటే నానోరు బయలపడుతుంది.

జాన—అమ్మా! ఆవిడే—

మృదు—ఏమీ! నీవుకూడా యిక్కడేవున్నావా? (మనోరంజనితో రహస్యముగా) నేనన్నమాట నిజమవునోకాదో యీజానకిని చూడు. నేను తలదువ్వుకుంటే అది తలదువ్వుకున్నది. బొట్టుకూడా నేను పెట్టుకున్న మోస్తరుగానే పెట్టుకున్నది. జానకీ! యేమిటి చెప్ప వచ్చినావు?

జాన—అమ్మా! ఆవిడె యీమధ్యాహ్నం మీరు తనయింటికి వస్తారోరారో కనుక్కునిరమ్మని వర్తమానం పంపించింది.

మృదు—ఆవిడెయెవరు?

జాన—కనకాంగిగారు. మీ పెత్తల్లికూతురు.

మృదు—అవును జ్ఞాపకంవచ్చింది. వస్తామన్నారని చెప్పమను. పాపం కనకాంగికి వంట్లో జబ్బుగావున్నది.

జాన—(ధృఢవ్రతునితో మెల్లగా) మీయింటి యజమానురాలుగారు వెళ్ళినతరువాత మీకు వకటి చూపించవలసివున్నది జ్ఞాపకం చెయ్యండి.

మృదు—నేను తప్పకుండా వెళుతాను. కదలవేమి? జానకీ! నేను వెళ్ళననుకుంటున్నావాయేమిటి? మాఅమ్మగారు యిప్పుడే వస్తారని చెప్పు.

జాన—నేను మీరువెళుతారే అనుకున్నాను. ఇదిగో వెళ్ళి చెపుతాను. (అని వెళ్ళుచున్నది.)

మృదు—ప్రాణేశ్వరా! మీరు సిగ్గులేకుండా నాయెదుట అలా నిలుచోవడం బాగావున్నదికాదు.

దృఢ—నీకు యిష్టంలేకపోదే నేను పుస్తకాలగదిలోకివెళ్ళి పురాణపారాయణం చేసుకుంటాను. ఏకాదశీవ్రతం నియమంగా జరపవలెను. (అని వెళ్ళుచున్నాడు.)

మనో—సెనిమిటిని చూస్తే నీవు ఆలా చిరచిరలాడుతూ వుంటావేమి?

మృదు—నీవు మహాపతివ్రతవు. నీకాసంగతి తరువాత చెపుతానులే. ముందుగా ఆపానకపుచెంబు యిలాగు తీసుకునిరా. అందులో యిప్పుడు నేను రోట్లోనలగకొట్టిన మందువేస్తే యెంతఖాయిలాలో వున్నవారికయినా కుంభకర్ణుడిలాగు నిద్రపడుతుంది. కనకాంగికి రాత్రి బొత్తిగా నిద్రపట్టకుండావున్నది. యీమందు తీసుకునివెళ్ళి యివ్వవలెను.

[పెద్దబుట్ట తలమీాదపెట్టుకొని యిద్దఱు మనుష్యులు ప్రవేశించుచున్నారు.]

మృదు—అబ్బీ! యీరాక్షసిబుట్ట యిక్కడకు యెందుకు తెచ్చినారు?

మను—జానికమ్మకోసం తెచ్చినాము. మీావవుకరు మేడమీాద వున్నది. అక్కడకు తీసుకువెళ్ళమంటే తీసుకువచ్చినాము.

మృదు—జానకమ్మా! మంచిది. బుట్ట అక్కడవుంచి మీారు వెళ్ళిపొండి.

మను—ఇక్కడ వుంచుతాము. (అనియుంచి వెళ్ళుచున్నారు.)

మనో—నీవు అవుషధం తయారుచేస్తూవుండు. నేను యింతలో లోపలికివెళ్ళి కనకాంగి అత్తగారియింటికి నీతోకూడా రావడానికి నా వూదాచీర కట్టుకునివస్తాను. వెనుక త్రివిక్రమవర్మను కలుసుకోవడానికి యీవూదాచీరకట్టుకుని మాతోటలోకి యెంతో సంతోషంగా వెళ్ళేదాన్ని: (అని వెళ్ళుచున్నది.)

మృదు—ఇందులో యేమివున్నది? ఈబుట్ట కదులుతూవున్నట్టున్నది. లోపల యెవడూ మనిషిలేడుగద?

[అప్పుడు సాహసవర్మ బుట్టలోనుండి పయికి దుముకుచున్నాఁడు.]

సాహ—అమ్మా! అమ్మా! నిన్ను బతిమాలుకుంటాను. కేకలు వెయ్యబోకు. నేను పరాయివాణ్నయినా నీఅనుగ్రహం నమ్ముకొని వున్నాను.

మృదు—ఈవేషంయేమిటి?

సాహ—చల్లకువచ్చి ముంతదాచిన ప్రయోజనంలేదు. త్రివిక్రమవర్మపేరు మీరు యిదివరకు వినివుంటారు. నేనే అతణ్ని.

మృదు—మనోరంజని ప్రియుడవునీవేనా? నీవు యెవరవో యెక్కడివాడవో యెవరికీ తెలియదు. అయినాకానీ నీవు నాఅనుగ్రహాన్ని నమ్ముకొనివున్నానని చెప్పినావుగనుక, నిన్ను బయలపెట్టక నీకు సహాయంచేస్తాను.

సాహ—నీవు మహాదొడ్డదానవు.

మృదు—వచ్చినట్టుగానే నిన్ను మళ్ళీ పంపించివెయ్యడానికి నేను సహాయం చేస్తాను. బుట్లలోకి తిరిగీవెళ్ళు. మళ్ళీ యిద్దరు మనుష్యులు యీబుట్ట నీవు యేస్థలానికి తీసుకువెళ్ళమంటే అక్కడకు తీసుకుని వెళ్ళి విడిచివస్తారు నీవు యిక్కడికి వచ్చినసంగతి యెవరికీ తెలియనియ్యను.

సాహ—(తనలో) ఇది మంచిఅనుగ్రహమే. (బిగ్గరగా) అమ్మా! నన్ను తిరిగీ బుట్టలోకి వెళ్ళమనడం మీకున్యాయమా? బాగా ఆలోచించుకోండి. ఈబుట్టలో దూరడంవల్ల నాకుతగిలిన దెబ్బలూ గాయాలూ అటుండగా వత్తుకుని నావంటినిండా చాపఅల్లినట్లు శిరస్సు మొదలుకొని పాదందాకా యీఅల్లికపని యెట్లా అంటుకున్నదో చూడండి.

మృదు—ఈబుట్టలో దూరడంకంటె నాకు వుపాయాంతరం యేమీతోచడంలేదు. నీకుమామనోరంజనితో సంధానం కలుగచెయ్యడానికి నేను సహాయంచెయ్యజాలను. పరపురుషుడితో నేను వంటెరిగా మాట్లాడుతూవుంటే చూచేవారు యేమనుకుంటారో అదికూడా ఆలోచించవలెను. వేగిరం బుట్టలోకివెళ్ళు. బుట్టమోసుకుని వెళ్ళడానికి నేను యిప్పుడే మనుష్యులను తీసుకునివస్తాను.

సాహ—అమ్మా! నీకు సాధనాంతరం తోచకపోయినట్టయితే యీకాగితంలో వ్రాసినచోటికినన్ను పంపించండి. (అని కాగితము చేతికిచ్చి బుట్టలోప్రవేశించి) బుట్ట కిందిపై పుమీదికీ మీదిపై పుకిందికీ తిప్పకుండా జాగ్రతగా తీసుకొనివెళ్ళమనండి.

మృదు—ఆలాగేచెపుతాను. కదిలితే లోపలవున్న సామానుకు దెబ్బలుతగులుతవి కదలకుండా తీసుకుని వెళ్ళమని గట్టివుత్తరవు చేస్తాను. (అని వెళ్ళుచున్నది.)

సాహ—వర్తకపుసరుకులాగు యిందులో కూర్చుండి నేను మళ్ళీ వెళుతానా? వెళ్ళను. (పయికివచ్చి) నేను యీయింట్లోనే యెక్కడయినా దాక్కుంటాను. నాకు బదులుగా యీబుట్టలో యేమయినా వెయ్యవలెను. యీయింట్లో యేమివున్నవి? యిక్కడ వక రోలూ రోకలీ తలుపుకు యెత్తుపెట్టుకునేరాయీ కనుపడుతూవున్నవి. యివి యీబుట్టలో వేస్తాను. (అని వానిని బుట్టలోవేసి) యీవిడె చేతికి నేను బసచేసి వున్నవారిపేరు వ్రాసి యిచ్చినాను. నాకు బదులుగా యివే అక్కడకు వెళుతవి. (అని వెళ్ళుచున్నాడు.)

[జానకి ప్రవేశించుచున్నది.]

జాన—యీరోజున నాయజమానురాలు వూరికే చిరచిరలాడుతూ వున్నది. ఆవిడె నన్నుచూస్తే యెప్పుడూ కోపపడుతూనే

జాన—ఎంత చప్పుడయిందో! నీళ్ళు పయికి నిలువెడెత్తు లేచి బుట్ట తిన్నగా అడుక్కుపోయింది. నాకీసహాయం చేసినందుకు మీకు పదివేలదణ్నాలు.

దృఢ—ఇది యెత్తేటప్పటికి నాచెయ్యంతా నొప్పిపెట్టింది. జానకీ! నీకు వకబుద్ధిచెపుతాను. నీవు యింకొకసారి యెప్పుడైనా యిటువంటి రహస్యమయినపని చెయ్యవలసి వచ్చినప్పుడు నాతో చెప్పక యెవరినైనాయిద్దరిని బలమైన మనుష్యులనుమాటాడి తెచ్చుకో.

జాన—అయ్యో! క్షమించండి మీకు పదివేలదణ్నాలు పెడుతాను. ఈబుట్టటలో పెట్టి విశ్వాసహీనుడైన మామాధవుడు నాకు యేదో బహుమానం పంపినాడు. నాకు అతనిమీద బహుకోపంగా వున్నది. ఈసమయంలో అతను యిక్కడవుంటే బాగావుండును. అప్పుడు యీబుట్టకు బదులుగా అతణ్ని యీగోదావరిలో తొయ్యమని యేలినవారిని ప్రార్థిస్తును. తమరు నాయందువుండే దయచేతనూ తమ మంచిస్వభావంచేతనూ నాప్రార్థనను తప్పకుండా చెల్లించివుందుఃు. (అని వెళ్ళుచున్నది.)

దృఢ—ఇది వట్టి మతిలేనిమాటలంటూవున్నది. మొఖమాటంచేత కాస్త పనిచేసిపెడితే నవ్వుకర్లు యెప్పుడూ వేపుకుతింటారు. మా తోటమాలీకి యిదివరకు ఆరువుత్తరాలు వ్రాసిపెట్టినాను. ఈజానకి యిదివరకు తనప్రియుడు వ్రాసినవుత్తరాలు నాలుగైదైనా నాచేత చదివించుకున్నది. నేను చదివేపురాణాలు జ్యోతిషగ్రంథాలనుకుని మా ఆవులను పాలుపితికేవాడు తనకొడుకు పెళ్ళికి ముహూర్తం పెట్టుమని వచ్చినాడు. ఆపనులన్నిటికంటెనూ యీబుట్టతొయ్యడం పని బహువిచిత్రంగా వున్నది.

[మృదుభాషిణి ప్రవేశించుచున్నది.]

మృదు—ఓ ప్రాణేశ్వరా! మీరు యిక్కడ బుట్టచూచినారా? పెద్దబుట్ట.

దృఢ—చూచినాను.

మృదు—మీరుకూడా లోపల దాక్కోవచ్చును. అంతపెద్దబుట్ట.

దృఢ—అవును. పెద్దబుట్టే. (తనలో) జానకీ నేనూ తోడుపట్టి గోదావరిలో పడవేసినమాట చెప్పకూడదు. చెపితే ఖజ్జాకు వస్తుంది.

మృదు—ఈసంగతి మీరు యెవరితోనూ చెప్పనని నాచేతులో చెయ్యివెయ్యండి.

దృఢ—నామాట నమ్మ. నేను యెవరితోనూచెప్పను.

మృదు—ఆబుట్టలో యేమివున్నదనుకొన్నారు?

దృఢ—నాకు తెలియదు. ఏమివున్నదో నీవు చెప్పి తేవింటాను.

మృదు—మనిషి వున్నాడు.

దృఢ—ఏమిటే? మనిషా?

దృఢ—అవును పారుతూనేవున్నది. అతడునీళ్ళల్లో పడకుండా యీకిటికీలోనుంచి తప్పించుకుని పోలేడు. అయ్యో! పాపము!

మృదు—నేను మనోరంజని దగ్గిరకు వెళుతాను. కామాంధులై వున్న యీయిద్దరూ కలుసుకుంటే వాళ్ళను మళ్ళించడానికి బ్రహ్మతరం కాదు. చండశాసనుడు వకవేళ యిక్కడకువస్తే బుట్టలోమనిషివున్నట్లు అతగాడితో చెప్పకండేమి? (అని వెళ్ళుచున్నది.)

దృఢ—నేను యీరహస్యం బయలపుచ్చను. నేను తెల్లవారి లేచి మహాఘనకార్యం చేసినాను. నిష్కారణంగా వకప్రాణం తీసివేసినాను. అయిపోయింది మళ్ళీ తలపెట్టరాదు. ఇఖదీని విషయమయి నే

నాలోచించను. మనిషయితే బుట్టలోదూరి యెందుకు కూర్చోవలెను? ఇందులో నాతప్పితం యేమీలేదు. నేను నిర్విచారంగా వుండవచ్చును. నేనుపుస్తకం చదువుకుంటూ మనస్సుదీనిమీదినుంచి మరివకదాని మీదికి మళ్ళించుకుంటాను. గాతమీమహత్యం చదువుదునా? పనికి మాలిన పుస్తకం. మళ్ళీ నీళ్ళూ గోదావరీ జ్ఞాపకం వస్తూవున్నవి.

[జానకి ప్రవేశించుచున్నది]

దృఢ—ఓహో! నీవు యిక్కడనే వున్నావా? నీవు మహా మంచిదానవు.

జాన—మగవాళ్ళందరూ నన్నాలాగే అంటారు.

దృఢ—ఓసి రంకుముండా! నాముఖం చూడడానికి నీకు మనస్సుయెలాగు వచ్చింది?

జాన—నేను నిజంగా రంకుదాననే మీరు—

దృఢ—నీవంతకంటెనూ నూరురెట్లు చెడ్డదానవు. ఆపనికంతా నీవే కారకురాలవు.

జాన—ఏపనికి?

దృఢ—ఆ ఘోరమైనపనికి నరహత్యకు.

జాన—అయ్యో! మీరునన్ను పరిహాసం చేస్తూవున్నారు.

దృఢ—పరిహాసమా ఆబుట్టలో మనిషివున్నది. యెరగనట్టుంచడం నీకే తగివున్నది.

జాన—మీరుపన్నినది మంచియంత్రం మీరు నాతో హాస్య మాడుతూ వున్నారు కాబోలును. ఆబుట్టకు వకచీటీకూడా అంటించి వున్నది. అదితీసి నేను జేబులో వేసుకున్నాను. (చీటీ పయికితీసి) అయ్యో! ఇందులో యేమయినా హాస్యపుమాటలు వుంటే నన్ను యెగతాళీచెయ్యకండి. (అని చీటీచేతికిచ్చు చున్నది.)

దృఢ—(చదువుచు) 'నాప్రాణాధికురాలవయిన జానకీ'

జాన—ఓరియిచ్చకాలమారి దొంగా!

దృఢ—"ఇందులో పెట్టి నాయజమానుణ్ని నీవద్దకు పంపించినాను."

జాన—అయ్యో! (అని అరుచుచున్నది.)

దృఢ—అరవబోకు. అరవబోకు. నీవుగట్టిగా అరిస్తే యిప్పుడు నీకూనాకూ కూడా తంటావస్తుంది.

జాన—అయ్యో! అయ్యో! అయ్యో! ఆచీటీ నన్నుచూడనియ్యండి. (చూచి) య—య_య—యజ—యజ—యజమా—యజమానుణ్ని—మీరుచెప్పిందినిజమే. అయ్యో! అయ్యో! మనకు తప్పకుండా తంటావస్తుంది.

దృఢ—అలాగైతే మొదటినుంచీ యీసంగతి నీకు తెలియనే తెలియనట్టున్నది.

జాన—ఎంతమాత్రమున్ను తెలియదు. యెవరైనా చదివిపెడితేనేగాని నేను వుత్తరాలు స్వయంగా చదువుకోలేను. నేను చిన్నప్పుడు గరల్సుస్కూలులో చదువుకున్న నాలుగుముక్కలూ మరిచిపోయినాను. మా దౌర్భాగ్యుడు నాకు యేదో పంపించినాడని అది మాఅమ్మగారు చేసినట్టు గోదావరిలో తొయ్యవలెననేకాని నాకు రెండో ఆలోచన లేకపోయింది.

దృఢ—అయిందేమో అయింది. ఇఖనేను ముందుసంగతిని గురించి ఆలోచిస్తూ వున్నాను. నీవుబుద్ధిపూర్వకంగాచేసినావని నీమీద నిష్కారణంగా అనుమానపడ్డాను. నీవునిర్దోషురాలవని నాకిప్పుడు తెలిసినది. మనమిద్దరమూ యిందులో పనికిమాలిన దోషులమూ నిర్దోషులమూకూడాను. ఆబుట్ట నీఅంతటనీవే తొయ్యక నన్నుకూడా యెం

దుకు రమ్మన్నావు? అయినాకానీ యీచీటీ కడతేరాచదువుదాము. (ఇద్దఱును దగ్గిరగాచేరి చదువుచున్నారు.)

[అప్పుడు సాహసవర్మ ప్రవేశించుచున్నాఁడు]

సాహ—(తనలో) మనోరంజనినాకు యెక్కడా కనపడలేదు. ఈ లోపలయెవడైనావచ్చి నన్నుచూచి యేమైనా అంటాడేమోనని ప్రతి నిముషమూ భయంవేస్తూ వున్నది. అక్కడెవరోవున్నారు. నేను అదృష్టవంతుణ్నే. అతఁడు నాపూర్వపు స్నేహితుఁడు దృఢవ్రతుడు. అందుకు సందేహంలేదు. (బిగ్గరగా) ఓయీ దృఢవ్రతా!

దృఢ—(తనలో) అడుగో కనిస్టేబిలు (బిగ్గరగా) కాదండి ఇక్కడనుంచి కాదండి. అదిమాపక్క యింట్లోవారి కిటికీలోనుంచి పడ్డది. (తేఱిపారచూచి) ఓయీ సాహసవర్మా! నీవా? నీవుక్షేమంగా వున్నావా? (తనలో) తలుపులన్నీ వేసివుంటే ఇతడేదారినివచ్చినాడు?

సాహ—(తనలో) నేనితనితో బుట్టసంగతేమీ మాట్లాడక వూరికే చూడడానికి వచ్చినట్టు నటిస్తాను. (బిగ్గరగా) మీరంతా క్షేమముగా వున్నారా? మిమ్మలినిచూచి నాలుగుసంవత్సరాలు పయిగా అయింది.

దృఢ—నాలుగుసంవత్సరాలా? అవును కావచ్చింది. నీవు పూర్వపుస్నేతుహిణ్ని జ్ఞాపకంవుంచుకుని చూడడానికి వచ్చినందుకు చాలా సంతోషంగావున్నది.

సాహ—అవును చూడడానికే వెతుకుంటూ వచ్చినాను.

దృఢ—నామీద నీకుచాలా దయవున్నది గనుక వచ్చినావు. నేను యిక్కడవున్న సంగతి నీకు యెట్లా తెలిసింది?

సాహ—మిమ్మలిని కిటికీలోనుంచి చూచినాను.

దృఢ—రా. రా. వెళుదాము. యీముందుభాగం మేము కాపురంవున్న భాగంకాదు. యీయింటి వెనుకభాగం సరిగా నీళ్లల్లో వున్నది.

సాహ—అవును. పావుగంటసేపటి క్రిందట యీదారిని గోదావరిలో పడవషికారు వెళ్ళినప్పుడు చూచినాను.

దృఢ—ఏమిటి? నీవు నన్ను కిటికీలోనుంచి చూచినావు కాబోలు అప్పుడు నేను యేమయినా పనిచేస్తూవున్నానా?

సాహ—లేదు. అసలు మిమ్మల్ని చూడనేలేదు.

దృఢ—అవును. చూడలేదు. నిశ్చయంగా చూడలేదు. అప్పుడు కిటికీలోనుంచి చెయ్యడానికి నాకేమిపనివున్నది?

సాహ—(తనలో) ఇతని మాటలధోరణిచూస్తే యేదోవింతగా వున్నది.

జాన—అప్పుడు నేనీయన సమీపమున నిలుచోలేదుకాదూ?

సాహ—లేదు.

దృఢ—నిజంగానే నిలుచోలేదు.

సాహ—(తనలో) ఇదంతాయేమిటి? ఏదోతప్పుపని చెయ్యడంచేత వీరికి మన స్తిమితంలేకుండా వున్నట్టున్నది; ఈకిటికీవద్ద నిలుచుండి యీయన యీచిన్నదాన్ని ముద్దుపెట్టుకొనివుంటాడు. (బిగ్గరగా) మీరుచేసినపని నేను కనిపెట్టినాను.

దృఢ—అయ్యో! అది నీకంటబడ్డదా?

జాన—హాదైవమా!

సాహ—దృఢవ్రతా! నీవు మహాచెడ్డవాడవైనావు?

దృఢ—అవునవును—కాదుకాదు—నీమనస్సులో అన్నీ పిచ్చి వూహాలు పుడుతూవుంటవి. అయినాకానీ నీవెప్పటివలెనే నవ్వు మొగంతోటే కనపడుతూ వున్నావు.

సాహ—అవును. నాది యెప్పుడూ నవ్వుమొగమే. లోపల యేమివున్నా పైకి యీనీళ్ళు యెలాగు శాంతంగావున్నవో నేనూ అలాగేవుంటాను.

దృఢ—(తనలో) ఇతని వుపమానాలువింటె నాకు గుండెలు పగులుతూవున్నవి.

జాన—(తనలో) యీపాడుపోలికలు చూస్తే నాకు తలనొప్పి వేస్తూవున్నది.

సాహ—(తనలో) ఆబుట్టలో నావొళ్ళంతా నలిగిపోయింది. ఆ అలసటచేత నాకు నోరు యెండుకుపోతూవున్నది. (బిగ్గరగా) మనలో మనకువున్న పూర్వపుస్నేహాన్నిబట్టి యేమీ అరమరలేకుండా అడుగుతూ వున్నాను. దృఢవ్రతా! నాకు కొంచెం పానకం చేయించి తెప్పించ గలరా?

జాన–యిందాకా అమ్మగారు పానకంచేయించి కొంత గిన్నెలో పోసివుంచినారు. అది తీసుకునివస్తునా?

దృఢ—వేగిరం తీసుకురా.

జాన—నిముషంలో తెస్తాను. (అని వెళ్ళుచున్నది.)

సాహ—నేను యిప్పుడు ప్రయాణంలో చాలా అలసటపడి వచ్చినాను. దానితో నాకిప్పుడు దాహశాంతికావచ్చును. ఆగిన్నెడు పానకమూ నేను యిప్పుడు గిన్నెడు అమృతంగా యెంచుకుంటాను.

దృఢ—ఏమి? బండిమీద వచ్చినావా యేమి?

సాహ—(తనలో) బండిమీదకాదు బుట్టలోవచ్చినాను. (బిగ్గరగా) నేను వెనుక చూచినప్పుడు మీకు భార్యలేదు. ఈమధ్యను వివాహమాడినారుకాబోలును. ఈయింట్లో మీరు కాపురంవున్నారా?

దృఢ—ప్రస్తుతంమట్టుకు వున్నాము. మేము యిక్కడ చిరకాలం వుండము.

సాహ—మరియెక్కడకు వెళుతారు?

దృఢ—(తనలో) బహుశా చెరసాలలోకి. (బిగ్గరగా) ఎక్కడకు వెళ్ళేదీ ముందుసంగతులనుబట్టి తెలుసుకోవలెను.

[జానకి గిన్నె పట్టుకొని ప్రవేశించుచున్నది.]

జాన—అయ్యా! ఇదిగో తెచ్చినాను.

సాహ—(పుచ్చుకొని త్రాగుచు) పానకం దివ్యంగావున్నది. పానకంలో పంచదారవెయ్యక బెల్లంవేసినారుకాబోలును. అడుగున నోట్లోకి తుక్కువస్తూవున్నది. అది చెరుకు పిప్పేనా నాలుక చేదుగా వున్నట్టున్నది. మీరు తాగినప్పుడు చేదు కనపడలేదా?

దృఢ—నేను యెప్పుడూ పానకంతాగను.

సాహ—అలాగైతే మీరు మంచినీళ్ళుమాత్రమే గుత్తచేసినట్టున్నారు. నాకు కొంచెం వికారంగావున్నది.

దృఢ—మంచినీళ్ళు గుత్తచెయ్యడమా? నీళ్ళుగుత్తచెయ్యడమంటే నీఅభిప్రాయం యేమిటి? నేను మంచినీళ్ళుతప్ప మరియేమీ తాగనని నీఅభిప్రాయం కాబోలును.

సాహ—అవును. నాఅభిప్రాయం అంతే యీపనికిమాలిన తుక్కుకంటె నేనుకూడా మంచినీళ్ళు తాగితేనేబాగావుండిపోను. నాకు లోపల యేలాగోవున్నది.

దృఢ—(తనలో) నాకూ అలాగేవున్నది.

జాన—(తనలో) నాకూ అలాగేవున్నది.

సాహ—నిజంగానే యీపానకంలో యేదోకలిసింది.

దృఢ—ఏమీతెలియలేదు. పట్టి అనుమానము.

సాహ—(చేతులతో కన్నులుమూసికొని) నీళ్ళల్లో చేపలాగు లోపల తిరుగుతూవున్నది.

దృఢ—నీళ్ళల్లోనా? (అని కిటికీయొద్దకు పరుగెత్తుచున్నాఁడు.)

జాన—చేపలాగునా? (అని కిటికియొద్దకు పరుగెత్తుచున్నది.)

దృఢ—ఏమి నీటిపైని తేలిందా?

సాహ—నాప్రాణాలు పోతూవున్నవి. నిశ్చయంగా మీపానకంలో యేదో కలిపినారు. అది విషయమయివుంటుంది. (అని బల్లమీద మూర్ఛపోయి పడుచున్నాఁడు.)

దృఢ—జానకీ! యిదియేమిటి? (అని రెప్పవాల్చక చూచుచున్నాఁడు.)

జాన—(కన్నులు నలుపుకొనుచు) యిదేమిటి?

దృఢ—ఇది రెండో నరహత్య. జానకీ!—

జాన—అయ్యో!

దృఢ—(గిన్నె వాసనచూచి) ఈపానకంలో తప్పకుండా యేదో కలిసింది.

జాన—(ఏడ్చుచు) అలాగైతే నన్ను వురితీస్తారు.

దృఢ—బహుశా తీస్తారు. నీకూనాకూకూడా రెండేసి వురితాళ్ళు కంఠానికి బిగియడానికి సిద్ధంగావున్నవి. నీదుర్మార్గంలో నన్నుకూడా సహకారినిగా యేవుద్దేశంతో చేస్తూవున్నావు?

జాన—ఇదంతా కేవలం పొరబాటు.

దృఢ—నీపొరబాట్లన్నీ ప్రాణాలమీదికివచ్చే పొరబాట్లు. బుట్టలోవాడా యేట్లోవున్నాడు; ఇక్కడ సాహసవర్మ విషప్రయోగంచేత ప్రాణాలు విడిచినాడు. ఇఖ మనను యిద్దరినీ తప్పకుండా వురి

తీస్తారు. అప్పుడు పోయినవన్నీ మనవాటితోకూడా నాలుగు ప్రాణాలవుతవి. ఇందువల్ల భూభారం కొంతతగ్గుతుంది.

జాన—అతడు పానకం యెందుకుకావలెననవలెను?

దృఢ—అసలు యితడు నేను పిలువకుండా మనయింటికి యెందుకురావలెను? ఇతణ్ని యిక్కడకురమ్మని యెవరుపిలిచినారు?

జాన—ఇతణ్ని మనం యిప్పుడేమిచేతాము? ఆబుట్టలోవాడికి సహాయంగా యితణ్నికూడా ఈకిటికీలోనుంచి అవతలకు తోసివేతామా?

దృఢ—అవిగో యెన్నోపడవలు యీదారిని వెళుతూవున్నవి. మనం కిటికీలోనుంచి తోస్తే వాళ్ళుచూస్తారు. (అప్పుడు తలుపుచప్పడగుచున్నది.) ఎవరో తలుపు గుద్దుతూవున్నారు. వారు లోపలికి వస్తూవున్నారు కాబోలు!

జాన—అయ్యో! నాకు మూర్ఛవస్తూవున్నది.

దృఢ—ఇలాగంటి చిక్కుసమయంలోనా? ఈకష్టసమయంలో నీవు యెంతమాత్రమూ మూర్ఛపోగూడదు. ఇప్పుడు నాకు నీసహాయం అవశ్యంగా కావలసివున్నది. ముందుగా తలుపులోపల గొళ్ళెంవేసిరా.

జాన—ఈవక్కతలుపు తప్ప తక్కినవన్నీ యిదివరకే వేసివున్నవి. ఇదికూడా వేస్తాను. (అని వేయుచున్నది.)

దృఢ—ఇతణ్ని యీపెద్దమంచంమీన చివరగా పడుకోపెట్టి యెత్తుసరిపోవడానికి యితనిపక్కను చిన్నపరుపువేసి పయిని పెద్దపరుపు వేతాము. అప్పుడు పరుపుకింద మనిషివున్నాడని యెవరూ కనుక్కోలేరు. (అని యట్లు చేయుచున్నారు.)

చండ—(వెలుపలనుండి తలుపుగ్రుద్దుచు) దృఢవ్రతా! దృఢవ్రతా!

మృదు—(వెలుపలనుండి) ఓ ప్రాణేశ్వరా! తలుపు తలుపు.

జాన—ఈశవం అప్పుడే యెంతబరువెక్కిందీ!

దృఢ—వాళ్ళు తలుపవతలవున్నారు. మనము పరుపూ దుప్పటీ బాగా వేసినాం గనుక యిక వాళ్ళకు తలుపుతీస్తాను.

జాన—మనం యిద్దరమూ వక్కగదిలో తలుపులు వేసుకుని వున్నట్టు అమ్మగారికి తెలియకూడదు. ఆమె అసలే అనుమానపు మనిషి.

దృఢ—యీవీణె బురకాతీసి వీణె యెవరికీ కనపడకుండా మంచంకింద గోడదగ్గిరగా పెడుతాను. నీవు యీబురకాలోదూరి వీణె వున్నట్లుగా ఆమూలను గోడదగ్గిర నిలుచునివుండు.

జాన—ఆపని వేగిరంచెయ్యండి.

దృఢ—(వీణె గవిసెనతీసి జానకి పయినిగప్పి) నీవు యీమూల యీగలీబులో కదలకుండా నిలుచుండు. (అని వీణను మెల్లగా మంచముక్రింద పెట్టుచున్నాఁడు.)

చండ—ఓదృఢవ్రతా!

మృదు—ఓప్రాణేశ్వరా!

దృఢ—(చదువుకొనుచున్నట్టుగా ఒక పురాణమువిప్పి ముందు వేసికొని) వస్తూవున్నాను. కేకలు వెయ్యకండి. (అని తలుపుతీయుచున్నాఁడు.)

[అప్పుడు చండశాసనుఁడును, మృదుభాషిణియు, ప్రవేశించుచున్నారు.]

మృదు—ప్రభువువారికి ఆఖరికి యింతసేపటికైనా మాపిలుపులు వినపడ్డవి. సంతోషించవలెను.

దృఢ—ఇంత సేపటికా? ఓప్రాణేశ్వరీ! నీవు నన్ను వక్కపిలుపు కంటె యెక్కువ పిలిచినావా?

మృదు—సరిసరి! వక్కపిలుపా? మేముమీకు అధాత్తుగా చెవుడు వచ్చిందనుకున్నాము.

చండ—అన్నితలుపులూ లోపల వేసివుండడంచేత యీవిడె అనుమానపడడానికి కారంభించింది. ఈవిడె తప్పకుండా లోపలయెవరో వున్నారంటే, నేను వుంటేవున్నారు లోపల యేమీహత్యా జరగడం లేదుగదా వూరుకోమన్నాను.

మృదు—ప్రాణేశ్వరా! లోపల తలుపువేసుకుని మీరు యేమి చేస్తూవున్నారు?

దృఢ—పుస్తకం చదువుకుంటూవున్నాను. కర్మవిపాకంలో నర హత్యా పాపానికి యేమిప్రాయశ్చిత్తం విధించినాడో అని చూస్తూ వున్నాను. పుస్తకం విప్పివుండడం నీవు చూడలేదా?

మృదు—చూచినాను. చదవడానికి వీలులేకుండా పుస్తకం తల్లకిందుగా పెట్టివున్నది.

దృఢ—నేను పుస్తకము తల్లకిందులుగాకూడా చదువగలను. చదువునందు శ్రద్ధవుంటే యెలాచదివినా చదువవచ్చును.

మృదు—అవునుకాని మీరు ప్రేతంలాగు మొఖాన్ని కళ లేకుండా తెల్లగా పాలిపోయినట్టు కనుపడుతూవున్నారేమి?

దృఢ—ప్రేతమా? ఎక్కడ?

చండ—మీరు ప్రేతమంటే జ్ఞాపకంవచ్చింది. నామిత్రుడు దంభప్రియుడు యిప్పుడు వస్తాడు. అతను మీకు కావలసినన్ని భూత ప్రేత పిశాచాదుల కథలు చెపుతాడు. అతను ప్రతియింటినీ తప్ప కుండా వక దెయ్యం ఆశ్రయించివుంటుందని నమ్ముతాడు. బావా! నేను

మీచదువుకు యేమీ అడ్డం రాలేదుగదా? మేము యిందాకా సంగీత విషయంలో వక తగాదాపడి మీరు చెప్పినట్టు వప్పుకుంటామను కున్నాము. నేను వీణెకు యిరవై మూడు మెట్లంటే నాచెల్లెలు ముప్ఫయి ముప్ఫయి రెండంటుంది.

మృదు—అవును నేను యిప్పుడూ ఆలాగే అంటూవున్నాను. వీణెకు తప్పకుండా ముప్ఫయిరెండుమెట్లే.

చండ—కావు. నిశ్చయంగా యిరవయిమూడు మెట్లే.

మృదు—పూరికే అరిస్తే యేమిప్రయోజనం? నిజానికి ముప్ఫయి రెండు మెట్లు.

దృఢ—మీయిద్దరిలెఖ్ఖా సరిగానేవున్నది. మీలో యెవ రయినా వకరు మీఅంకెలు తారుమారుచేస్తే యిద్దరిలెఖ్ఖా వక్క టిగా టక్కున సరిపోతుంది.

మృదు—యిదా తగువుతీర్చడం? మీతీర్పు యేడిసినట్టేవున్నది.

చండ—పోట్లాడకు. నామిత్రుడు దంభప్రియుడు వచ్చేటప్పటికి మనం వకరితో వొకరు తగువులాడుకుంటూవుంటే బాగావుండదు.

[మనోరంజని ప్రవేశించుచున్నది.]

చండ—ఓసీ! మనోరంజనీ! నీవామధ్య వీణె నేర్చుకుంటూ వుండేదానవుగదా వీణెకు యెన్నిమెట్లువుంటవో చెప్పు.

మనో—నాకు జ్ఞాపకంలేదు. అదుగో ఆమూల నావీణెవున్నది. లెఖ్ఖచూచి చెప్పుతాను. (అని జానకి దాగియున్న వీణెగవిపెన చూపుచున్నది.)

చండ—బావా! అది నీకు దగ్గరగావున్నది. మూతతీసి ఆవీణె యిలానాచేతికియ్యి.

దృఢ—(తనలో) ఇప్పుడు మళ్ళీకొత్తచిక్కు వస్తూవున్నది. (బిగ్గరగా) వద్దు వద్దు. ఈవీణె మెట్లుసరిగాలేవు. ఈమధ్య కిందపడి కొన్ని విరిగిపోయినవి. ఇది పనికిరాదు.

మృదు—పనికివస్తుంది. నన్ను చూడనియ్యండి.

దృఢ—నేను పనికిరాదని చెపుతూవుంటేను—

మనో—ఆయన యెంతపట్టుగా మాట్లాడుతూవున్నాడో?

మృదు—పనికిరాకపోతేపోయెను. నన్ను ముట్టుకుని చూడనియ్యండి.

దృఢ—నీవది ముట్టుకోకూడదు.

మృదు—నేను చూడకమానను.

చండ—తప్పకుండా చూడవలసినదే. వీణె దగ్గిరవున్నప్పుడే తగాదా పరిష్కారం చేసుకోకపోతే మరియెప్పుడు?

దృఢ—ఈతగాదా పరిష్కారమయ్యేదికాదు.

మృదు—ఇదిగో యిప్పుడే పరిష్కారమవుతుంది. (అని లేచుచున్నది.)

దృఢ—నిశ్చయంగాకాదు. (అనియడ్డమువెళ్ళి యామెనుపట్టుకొనుచున్నాఁడు.)

(అప్పుడు వీణెమూత మూలనుంచి కదలినడుచు చున్నది)

చండ—అహాహాహా! వీణెగవిసెన నడుస్తూవున్నది.

మృదు—నాకిప్పుడంతా బోధపడ్డది. దానికింద యెవరోదుర్మార్గులు దాక్కున్నారు. వెంబడించిపట్టుకుంటాను.

మనో—నీతో నేనుకూడావస్తాను.

దృఢ—(ఆమెనుపట్టుకొని) వెళ్లకువెళ్ళకు.

[దంభప్రియుఁడు ప్రవేశించుచున్నాఁడు]

చండ—ఆహాహాహా! మిత్రుఁడా! క్షేమమా! నీవు యిక్కడికి మంచిసమయానికి వచ్చినావు.

దృఢ—సుఖంలేకుండా యిలాకుటుంబకలహం బాగావుండదు.

మృదు—నీవుచంపివేసిన తరువాత కలహంలేకుండా యెలాగు వుంటుంది?

దృఢ—నేను యెవరిని చంపినాను?

మృదు—నా సుఖాన్ని.

దృఢ—అంతేగద? దానికి ఫర్వాలేదు.

చండ—బావా! నీస్థితియేమిటా బాగావున్నదికాదు.

మనో—ఈయనభార్యను బహుబాధ పెడుతూ వున్నాడు.

మృదు—ఈయనమూలంగా నాగుండెలు పగిలిపోతవి (అని యేడ్చుచున్నది.)

దంభ—ఏడుపుకూడానా! ఇదిమహా అనురాగంగల కుటుంబము నేను ఆసమయంలో వచ్చినాను కాబోలును.

దృఢ—(తనలో) నాకు యిప్పుడు వకఆలోచనతోస్తూవున్నది. (భార్యతో నేకాంతముగా) ప్రాణేశ్వరీ! చెవులోమాట. నేను నీళ్ళల్లో యెవరిని పడవేసినానో నీకు తెలుసునుగదా?

మృదు—ఎవరిని?

దృఢ—బుట్టలోకూర్చుని వచ్చినవాణ్ని.

మృదు—అయితే?

దృఢ—(ఏకాంతముగా) అతడు యింతకుముందు మనలోపలికి వచ్చినాడు. చండశాసనుడిమాట నాకు వినపడడంతోనే, అతనుచూచి

మనమీంద అనుమానం పడకుండావుండడానికి ఆబుట్టలోవచ్చిన పెద్ద మనిషిమీద నేను పీనెబురకా కప్పినాను. ఆ వెళ్ళిందిఅతడే. (తనలో) అతడునిజంగా బ్రతికివస్తే నాకు సంతోషంగావుండును.

మృదు—ఓస్సి! ఇంతేనా? ప్రాణేశ్వరా! మీరు మహాబుద్ధి కుశలతగలవారు. అన్నా! ఆబురకాలో యేమీలేదు. మనం వూరికే భ్రమపడ్డాము.

చండ—ఇప్పుడంతా బహుత్ప్తికరంగావున్నది.

మృదు—మీబావగారు మనసందరినీ వక్కసారి యేడిపించి తమాషా చూడడానికి వట్టియంత్రంవేసినారు.

చండ—ఆయనయంత్రం బహుబాగాపారింది. నేను యెప్పుడూ యిటువంటి తమాషాచూడలేదు.

దంభ—నేనూచూడలేదు. యీయింట్లో యేదో పిశాచం వుండివుంటుంది.

దృఢ—ఓప్రాణేశ్వరీ! నామీంద నీవు నిష్కారణంగా సందేహ పడ్డావు. నేనుచేసిన తప్పితమంతా—(తనలో) వక్క నరహత్య.

మృదు—మీరు కోపపడకండి. వయిసంగతులన్నీ చూస్తేమీ మీంద అనుమాన పడడానికి తగినట్టు కనపడ్డవి.

చండ—వంటయి భోజనాలకు పిలిచేలోగా వక్కసారి చల్ల పాటువేళ యీగోదావరి వడ్డున తిరిగివస్తామా?

మనో—ఇప్పుడు ప్రదోషసమయమయింది. మంచిచల్లగాలి కొడు తూవుంటుంది. వక్కసారి హాయిగా తిరిగి వత్తాము.

దంభ—దయ్యాలకథలకు ఇదిమంచిసమయం.

మృదు—ప్రాణేశ్వరా! వెళుదామురండి.

దంభ—రండి. ఇక్కడనే గోదావరిలోపడి చచ్చిపోయి పిశాచమయినవాడికథ చెప్తానురండి. అకథ దివ్యంగా వుంటుంది. (ఒక్క దృఢవ్రతుఁడు తక్క అందఱును వెళ్ళుచున్నారు.)

దృఢ—ఇప్పటికినాకు వంటరిగా సమయం దొరికింది. ఇదినాకు పట్టిదురదృష్టదినం. తెల్లవారి లేచినతరువాత రెండునరహత్యలో వక్కపోట్లాటా తటస్థమయినవి. సమయానికి జానకియెక్కడకు పోయిందో? అదుగో వస్తూవస్తూవున్నది—జానకీ! నీవుయెలాగు వున్నావు?

[జానకి ప్రవేశించుచున్నది]

జాన—ఎలాగువుండవలెనో అలాగువున్నాను. నామనస్సులో వున్న ఆందోళనం మీకు చెపితే తెలియదు.

దృఢ—తెలుసును. అపరిమితంగా వుంటుంది.

జాన—మునికికంపుకొడుతూవున్న ఆబురకాలో దూరి వూపిరి సలుపకుండా కూర్చున్నప్పుడు చచ్చిపోతానేమోనని తోచింది.

దృఢ—నీవు చావకపోయినా చచ్చేటంతపనిఅయినా పుట్టింది. నాకు ఆభాగ్యమూ కలుగలేదు.

జాన—నేను దానిలోనుంచి వూడి పడడంతోటే ప్రాణాలు లేచివచ్చి చల్లగాలినిమిత్తం తిన్నగా గోదావరివద్దుకు పరుగెత్తినాను. అక్కడపిల్లలు యేదోవృత్తాంతపత్రిక చదువుకుంటూవున్నారు.

దృఢ—ఏమివృత్తాంతాలు చదివినారు?

జాన—మొట్టమొదట యెవరో వకమనిషిని చంపినారని చదివినారు.

దృఢ—వక్కమనిషి నేకద! అలాగయితే ఆపుణ్యాత్ముడుయెవరో మనంతదోషి కాడు. యీరాత్రి మనంయిద్దరమూ తెల్లవారినదాకా

మేలుకునివుండి, దాన్ని మనం యిద్దరమూ తోడుపట్టుకునివెళ్ళి యెవ్వ రికీ తెలియకుండా గోదావరిలో పడవేసిరావలెను. దాన్నంటే దేన్నో బాగా తెలిసిందా?

జాన తెలిసింది. సుబలుడు దుప్పటీపట్టుకుని పక్క వెయ్యడానికి వస్తూవున్నాడు. వినిపోతాడు మాట్లాడకండి.

[సుబలుఁడు ప్రవేశించి పక్కదులిపి పరుపుమీద దుప్పటి వేసిపోవుచున్నాఁడు.]

దృఢ—ఓసీజానకీ! మంచం యెంతబరువుగావున్నదో పక్క మాటు యెత్తిచూతాము. అవతలవైపుపట్టు. (ఎత్తిచూచి) అబ్బో! ఇది వుపద్రవుబలువుగా వున్నది!

జాన—బలువూలేదు. యేమీాలేదు. యిది మనం యిద్దరమూ తోడు పట్టుకుని తీసుకు వెళ్లగలము దింపండి. అదుగో వారువస్తూ వున్నారు.

[చండశాసనుఁడును, మృదుభాషిణియు, మనోరంజనియు, దంభ ప్రియుఁడును ప్రవేశించుచున్నారు.]

దంభ—(తనలో) ఇది మహామంచి కుటుంబంగా వున్నది. ఈ చిన్నది నేను దెయ్యపుకధయేమి మొదలు పెట్టినా మాటిమాటికీ అడ్డమేవస్తూవుంటుంది. ఈముసలాయన యెంతమంచికధచెప్పినాఅంతా అబద్ధమంటాడు. (బిగ్గరగా) మనమంతా సుఖంగా యిల్లుచేరినాము.

చండ—మీాకు కరకరలాడుతూ ఆకలిబాగా వేస్తూవున్నట్టున్నది—

దంభ—వేస్తూనేవున్నది. మధ్యాహ్నం రెండోమాటు ఫలహారమయిన తరువాత మళ్ళీ యేమీాపుచ్చుకోలేదు.

చండ—మనం అదృష్టవంతులము. మనకు యీరాత్రి పిండి వంటలతో విందుదొరుకుతుంది.

దంభ—(తనలో) నేనుయిక్కడకు వచ్చినతరువాత విన్నవాటిలో యిదివక్కటే మంచిమాట.

దృఢ—ఈరాత్రికాదు. రేపు వుదయాన్న దొరుకుతుంది. ఈ సారి రెండు యేకాదసులు వచ్చినవట? యింతకుముందే విన్నాను. యివాళస్మార్తపు యేకాదశీ. రేపువైష్ణవపు యేకాదశీని. ఈరాత్రి కొంచెం అటుకుల ఫలహారం తప్ప యేమీ తినకూడదు. (తనలో) ముఖ్యమయినది నాకు యీరాత్రి ఆకలి కావడంలేదు. వీళ్ళతో కూర్చుని యేమీ తినకుండా లేచిపోతే వీళ్ళు అనుమానపడుతారు.

[సుబలుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

సుబ—ఓరంభప్రియా! మీాబసలో పడుకోవడానికి ప్రత్యేకంగా గదిలేదని మీానవుకరు మీాతో చెప్పుచున్నాడు.

చండ—ఇక్కడకూడా అందరికీ పడుకోవడానికి మంచాలు లేనట్టువున్నవి.

[పళ్ళెములో అటుకులు వేసికొని జానకి ప్రవేశించుచున్నది]

దంభ—ఇక్కడ యెదట వకమంచము కనుపడుతావున్నది.

చండ—మిత్రుడా! యీామంచము నీవు వుపయోగించుకోవచ్చును. మేము లోపల యెక్కడనైనా పడుకుంటాము.

జాన—అయ్యో! (అని కేకవేసి పళ్ళెముక్రింద పడవేయుచున్నది.)

మృదు—దౌర్భాగ్యురాలా! పళ్ళెం అలాకింద పడవేసినావేమి? నీకేమి కళ్ళు కనపడవాయేమిటి?

దంభ—ఇది సరసంగా వున్నది. యిక్కడ నవుకర్లకుకూడా కళ్ళు నెత్తిమీదికి వచ్చినట్టున్నవి.

జాన—అమ్మా! యెందుకు పళ్ళెం జారిపోయిందో చెపుతాను వినండి—ఏమయ్యా! వక్కరాత్రికి విందుకువచ్చినవారు మీరుకూడా నామీద కోపపడుతూ వున్నారు! మీరునామీద కోపపడడానికి మీరు నన్నేమీ జీతమూ భత్యమూ యిచ్చి నిలపలేదు. నాకుకోపం వచ్చి నేను మళ్ళీ యేమయినా అన్నానంటే మీమనసుకు భారంగా వుంటుంది వూరుకోండి.

దంభ—ఇదిగో త్రఖజ్జా. బాగావున్నది!

చండ—ఆహాహాహా! బాగానేవున్నది. అటుకులు కిందపడి మయిలపడిపోయినది. ఈరాత్రి మనకందరికీ యేకాదశీఫలం పూర్ణంగా లభించింది. మీకందరికీ జాగారపు పుణ్యంకూడా దక్కించుకోవలెనని లేకపోతే వెళ్ళిపడుకుందాముర్ండి.

దంభ—యివేళ దివ్యమయిన విందుదొరికింది.

చండ—అలాగంటే యేకాదశి నిలహారం చేసిన పుణ్యంకూడా పోతుంది. మిత్రుడా! నీవు స్వస్థంగా యీమంచంమీద పడుకుని వేగిరం కళ్ళుమూసుకుని నిద్రపో. మేము లోపలికి వెళుతాము.

జాన—వద్దు వద్దు. ఈమంచంమీద యెవరూపడుకోకూడదు. దీనిది పాతనవ్వారు తెగిపోతుంది. దీనిమీద పరుపులేదు. దీనిమీద యెవరైన పడుకుంటే కిందపడుతారు.

దృఢ—(తనలో) దీనికి దేవుకు మంచివుపాయంతోపించినాడు.

దంభ—నేను పీనుగుతో జాగారంచేసినట్టు తెల్లవారిందాకా మేలుకోలేను. పడితేపడ్డాను నేను యీమంచమీదనే పడుకుంటాను. (అని పడుకొనుచున్నాడు.)

మృదు—ఘనంకూడా వెళ్ళి పడుకుందాముర౦డి. ప్రాణేశ్వరా! మీాకు యింకా నిద్రరావడంలేదా?

దృఢ—ప్రాణేశ్వరీ! నీవువెళ్ళి పడుకో. యేకాదశినాడు యెంత సేపు మేలుకుంటే అంతపుణ్యంవస్తుంది. నేను మధ్యాహ్నం ఆరంభించిన గ్రంథం పూర్తిచేస్తేనేకాని పడుకోవడానికిరాను.

మృదు—మీాకు పురాణాలమీాదనూ వ్రతాలమీాదను వుండే శ్రద్ధలో సగం సంసారంమీాదవుంటే బాగుపడిపోదురు. (అని మృదుభాషిణియు, మనోరంజనియు, వెళ్ళుచున్నారు.)

చండ—నిద్రవస్తూవున్నది. నేనుకూడా సెలవుపుచ్చుకుంటాను. (అని వెళ్ళుచున్నాఁడు.)

దృఢ—(రహస్యముగా) జానకీ! ఇతనికి నిద్రపట్టగానే కత్తెరనకటి పట్టుకుని నీవు యిక్కడికిరా. మనం అడుగునుంచి నవ్వారు కత్తిరించి, అతణ్ని కిందివైపునుంచి పయికితీతాము. ఇతడు పయిని పడుకునివుండగా పయివైపునుంచి తియ్యడం సాధ్యంకాదు.

జాన—ఆసమయంలో వకవేళ యితడికి మెళుకువ వస్తేనో?

దృఢ—అప్పుడు యితణ్నికూడా చంపుదాము. (అని వెళ్ళుచున్నాఁడు.)

దంభ—(తనలో) ఇది కొంచెం అందకత్తెలాగునే కనపడుతూవున్నది. దీనితో కాస్తసేపు మాట్లాడుతాను. (బిగ్గరగా) పిల్లా! నీవు యిక్కడ కొంతసేపు వుండవచ్చును. తొందరగా వెళ్ళనక్కరలేదు.

జాన—మీానిద్రకు భంగంకలగచెయ్యడం నాకు యిష్టంలేదు.

దంభ—నాకసలు నిద్రేరావడంలేదు.

జాన—(తనలో) పరమదుర్మార్గుడు. అతడు మాపనికి విఘ్నం చేస్తూవున్నాడు. (బిగ్గరగా) మీారు నిద్రపోవలెను. వేగిరం నిద్ర

పోవలెను. వక్కనిముషంలో నిద్రపోవలెను. నిద్రపోకతప్పదు. మిమ్మలిని యిద్దరు పట్టుకుని కదిపినాకాని మెళుకువరానంత గాఢనిద్రపోవలెను. (అని వెళ్లుచున్నది.)

దంభ—తెల్లవారగానే నేను యిక్కడనుంచి వెళ్ళిపోతాను. ఇఖ నా దేహంలో ప్రాణంవుండగా యిటువంటి యింటికి యెప్పుడూ రాను. ఎక్కడచూచినా పోట్లాటలే. ఎక్కడచూచినా కేకలే. నా గ్రహచారంచేత యీరాత్రి వుపవాసంకూడా తటస్థించింది. కునికిపాట్లు వస్తూవున్నవి. వీళ్ళసంగతి మరిచిపోయి హాయిగా నిద్రఅయినా పోతాను. (అని నిద్రపోవుచున్నాఁడు.)

[దృఢవ్రతుఁడును, జానకియు, కత్తెర చేతఁబట్టుకొని తలుపునందు నుండి తొంగిచూచుచు ప్రవేశించుచున్నారు.]

దృఢ—అతఁడు నిద్రపోతూవున్నాఁడు.

జాన—రేపు నేనూ పోతాను. (తనలో) బహుశా పురిస్తంభాలకు.

దృఢ—ఇఖ మనం ముందుగా మనపనిచూచుకోవలెను.

జాన—మనది మంచిపనికాదు గనుక వుత్సాహంలేకుండా వున్నది.

దృఢ—ఇతఁడు నిద్రపోయినాడు. మనసందేహం పోవడానికి దీపం యితని ముఖందగ్గిరగాపట్టి చూస్తాను. (అని లాంతరు దంభప్రియుని ముఖమువద్ద పెట్టుచున్నాఁడు.)

దంభ—(ఉలికిపడిలేచినప్పుడు లాంతరు నెత్తికి తగిలి దృఢవ్రతుని చేతిలోనుండి క్రిందపడి దీపమారిపోఁగా) అయ్యో పాపమూ! ఇదియేమిటి! నాతలవ్రూశిపోయింది. నానెత్తి చిల్లిపడ్డది. ఈచీకట్లో నాగ్రహచారంకాలింది.

దృఢ—(హీనస్వరముతో) మన ప్రాణంమీదికి వచ్చింది. ఇప్పుడు మనంయేమిచేతాము

జాన—(హీనస్వరముతో) నావళ్ళు వణుకుతూవున్నది. ఇతణ్ని లేపడం తప్పుపనిచేసినారు. ఇఖ మనమూచచ్చినవాణ్ని వెలపలకు తీసుకువెళ్ళలేము:

దంభ—ఇక్కడయేమిటో గుసగుసలాడుతూవున్నట్టు చప్పుడు వినవడుతూవున్నది. ఇంట్లోయేదైనా దెయ్యంవున్నదేమో నాకు భయంవేస్తూవున్నది.

జాన—(తనలో) నాకూ భయంవేస్తూవున్నది.

దృఢ—(తనలో) నాకూ భయంవేస్తూవున్నది. (జానకితో) ఇఖ మనం వెలపలకు వెళ్ళిపోవలెను. తలుపుయెక్కడవున్నది? (అని తడవుచు చీదుచున్నాడు.)

దంభ—తప్పకుండా యీగదిలో యేదో పిల్లివున్నది. ఇదేమిటి? నేనుపడుకున్న పరుపు కిందికీ మీదికీ యిలాకదులుతూ వున్నది. పరుపుకింద యేదో వున్నట్టున్నది. అది నిశ్చయంగా దెయ్యమయి వుంటుంది. లేస్తూవున్నదే. ఓదయ్యమా. అణిగిపడుకో.

జాన—నాకుతలుపు కనపడడంలేదు. యీచీకట్లో యెవరైనా దొంగలు తలుపెత్తుకొని పోయినారేమో?

దృఢ—ఆపరుపుమీదివాడు అరుస్తూవున్నాడు. దాికనపడదు.

[అప్పుడు సాహసవర్మ పసిఫును పరుపుతో దంభప్రియుఁడును క్రింద పడునట్టుగా లేచుచున్నాఁడు]

దంభ—అయ్యో! నన్ను చంపుతూవున్నారు. దొంగలు దొంగలు. దయ్యాలు ఓచండశాసనా! వేగిరంరా.

[చేతిలో దీపము పట్టుకొని చండ శాసనుఁడు ప్రవేశించుచున్నాడు]

దృఢ—దీపంవెలుతురు వచ్చింది. శవంలేచింది పట్టుకో. (దృఢ వ్రతుఁడును జానకియు తమచేతులతో సాహసవర్మకు గట్టిగా పట్టుకొను చున్నారు.)

చండ—ఈఅల్లరంతాయేమిటి? మీకేకలతో యీచుట్టుపట్ల వాళ్ళ కందరికీ మెళుకువ వచ్చింది. ఇందులో ముగ్గురు వకరిని వకరు కౌగలించుకున్నారు. నాలుగోవాడు చంపిరి. చంపిరని కేకలువేస్తూ వున్నాడు. ఇదంతాయేమిటి?

దృఢ—నేను మరిచిపోయినాను. మిమ్మలిని యిద్దరినీ వకరినివకరికి చూపలేదు. ఓచండశాసనా! ఇతడు సాహసవర్మ. ఓసాహసవర్మా ఇతడు చండశాసనుఁడు.

చండ—సాహపవర్మను చూస్తే నాకు బహుసంతోషంగా వున్నది. ఇతడు యీలోపలికి యెలాగు వచ్చినాడు?

జాన—అయ్యో! మీరు బ్రతికేవున్నారా? ఆశ్చర్యం!

దృఢ—ఇతడునాకు ముఖ్యస్నేహితుడు.

చండ—ఇతడు జానకికికూడా ముఖ్యస్నేహితుడులాగా కనపడు తూవున్నాడు—ఓదంభప్రియా? నీసంగతి యేమిటి?

దంభ—నాసంగతా? ఒక టేమిటి? అన్నీని. ఈమంచమే యీ మంచమే యీయింట్లో మనుష్యులను కిందపడవేస్తుంది.

చండ—ఇంకా యెవరో వస్తూవున్నారు?

[సుబలుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

సుబ—ఎవరో వకమనిషి జానకిని చూడవలె నంటూవున్నాడు జానకిపేరు వున్న బుట్టవకటి అతనికి నదిలో దొరికినదట.

జాన—నాకాబుట్ట అక్కరలేదు. అతణ్ని పంపించివేసి వెయ్యి. నేనాబుట్ట పుచ్చుకోను.

దృఢ—సబలా! ఆబుట్టనూ బుట్టను తెచ్చిన మనిషినీకూడా వీధిలోకి గెంటివెయ్యి.

చండ—ఆబుట్టలో యేమివున్నదో తెలుసుకోకుండానే పంపించి వెయ్యమంటూ రేమి?

జాన—అందులో యేమివున్నదో నాకు తెలుసును.

దృఢ—తెలియదు నీకు తెలియదు.

జాన—తెలియక పోయినా నాకు బుట్ట అక్కరలేదు. నాకు బుట్టలంటే వొళ్ళుగరు పొడుస్తుంది. బుట్టలుచూస్తే నేను జడుసుకుంటాను. నాకక్కరలేదు.

చండ—అందులో యేమయినా విలువగలవస్తువులున్న వేమో!

దృఢ—ఆచిన్నదే అక్కరలేదంటూవుంటే, ఆసంగతంతా మనకెందుకు? అది వద్దంటూవుంటే దానికి బలవంతంగా కట్టిపెట్టడం మన పనికాదు.

మాధ—(వెలుపలనుండి) సాహసవర్మగారు లోపలవున్నారు. నాకు తెలుసును.

సాహ—అది మానిర్భాగ్యుడి కంఠస్వరము. ఓరీ? నేను యిక్కడవున్నాను.

[మాధవుడు ప్రవేశించుచున్నాడు]

జాన—ఓహోహో! విశ్వాసఘాతకుడైన మాధవుడా?

మాధ—(రొజుచు) అయ్యో! మీకు వుత్తరం తెచ్చినాను. (అని చేతికిచ్చి) మీరు యిక్కడవున్న సంగతి నాకు తెలుసును. ఎలా

తెలుసునో చెప్పుకోండి. నేనే కాదూ మిమ్మల్ని—ఆహాహా! ఈవుత్తరంలో యేమివున్నదోకూడా నాకు తెలుసును. ఈవుత్తరం తెచ్చిన మనిషి నాకంతా చెప్పినాడు. మన ముసలాయన కేశవవర్మగారు కాలం చేసినారు.

సాహ—త్రివిక్రమవర్మను నేనే నా నిజమయిన పేరు సాహసవర్మ. నాకు యిప్పుడు కావలసినంత ధనంవచ్చిన సంగతి మీకు యీ వుత్తరంవల్ల తెలుస్తుంది. ఈవుత్తరం మనోరంజనికి చూపించండి.

దృఢ—ఏమీ త్రివిక్రమవర్మా? త్రివిక్రమవర్మవు నీవేనా? వక బుట్టలోవచ్చి నా భార్యకు కనపడి మాట్లాడింది నీవేనా?

సాహ—అవును. నేనే మాట్లాడినాను.

దృఢ—అలాగయితే యిప్పుడు యెవరూ చావలేదు. జానకీ! మనము యెవరినీ చంపనేలేదు.

[మృదుభాషిణియు, మనోరంజనియు, ప్రవేశించుచున్నారు.]

మనో—ఏమి! త్రివిక్రమవర్మా?

సాహ—ప్రియురాలా! మనోరంజనీ! నీఅనుగ్రహం కనిపెట్టి వున్నాను.

చండ—అమ్మాయీ! నేనిదివరదాకా యితడే త్రివిక్రమవర్మ అని యెరుగను. ఇష్టమున్నపక్షమున నీవితణ్ని వివాహమాడవచ్చును. నాఆటంకమేమీలేదు.

మాధ—జానకీ! ఈసంతోషసమయంలో మనంకూడా పెళ్ళి చేసుకుని మన యజమానులకు సంతోషం కలిగింతాము. (అని చేయి పట్టుకొనుచున్నాడు.)

దంభ—ఇదంతా నాటకంలాగు తోస్తూవున్నది. ఇది పరియాచకమా? అంతా నిజమేనా?

చండ—ఈదాంపత్యం బుట్టకోసమేనా?

దృఢ—బుట్టకథంతా మీకు రేపువుదయాన్న భోజనాలదగ్గిర చెపుతాను. ఈరోజున యీసాహసవర్మ మాచేతులలో రెండుమాట్లు చంపబడ్డాడు. అన్నీ రేపు మాట్లాడుకుందాము. ఇప్పుడే చాలా ప్రొద్దుపోయింది. మనం యివాళపడ్డ ఆయాసమంతా పోయేటట్టుగా హాయిగా నిద్రపోయి తెల్లవారిలేతామురండి. మీకు యెవ్వరూ నిద్రలో యీకథ పలవరించకండి.

జాన—నాకు యీరాత్రి బుట్టలూ పానకంగిన్నెలూ కలలోకి రాకుండావుండునుగాక.

దృఢ—నామిత్రుడైన సాహసవర్మ యీరోజున రెండుసార్లు చచ్చి బ్రతికినసంగతి మీరందరూ తెలుసుకున్నారుగదా? ఇకముందు యితడు రోజూ రెండేసిమాట్లు చావకుండా చిరకాలము సుఖంగా జీవించునుగాక! దంపతు లాయురారోగ్యైశ్వర్యములు కలవారయి సుఖింతురుగాక! మనమీరాత్రి సుఖంగా నిద్రపోయి మంచిరోజున వీరి పెళ్ళికి తర్లి వెళుదామురండి.

(అంకమును నిష్క్రమించుచున్నారు.)

——

మోడరన్ ప్రెస్, కలర్ ప్రింటర్స్ & బాక్సు మేకర్స్, రాజమండ్రి.

బలాత్కారగానవినోదప్రహసనం

గ్రంథకర్త:

కందుకూరి వీరేశలింగము పంతులు

★

ప్రకాశకులు:

హితకారిణీ సమాజము,

రాజమహేంద్రవరము

1950

 [వెల రు 0-4-0

బలాత్కార గానవినోద ప్రహసనము

— ఇందు వచ్చు పాత్రములు —

గానప్రియుఁడు—లీలావతితండ్రి
సంగీతరావు—గానప్రియుని మేనల్లుఁడు
సుమతి—సంగీతరావు మిత్రుఁడు
విస్సప్పపాత్రుఁడు—ఓఢ్రదేశపువడ్రంగి
గోవిందుఁడు—ఉద్యానవనపాలకుఁడు
మాధవుఁడు—గానప్రియుని సేవకుఁడు
వామనుఁడు—గానప్రియుని సేవకుఁడు
లీలావతి—గానప్రియుని కూఁతురు

రంగ—రాజమహేంద్రవరములో గానప్రియుని యింటిలోనిగది.

[వీణముందుపెట్టుకొని పాడుచు లీలావతి ప్రవేశించుచున్నది.]

లీలా—(లేచి) ఈరాగము బహుకష్టమయినది. యిదినాకు యెప్పుడూ రాదు.

[అప్పుడు సంగీతరావు గుమ్మములోనుండి తొంగిచూచుచు ప్రవేశించుచున్నాఁడు.]

సంగీ—(మెల్లగా) లీలావతీ! లీలావతీ!

లీలా—(ఉలికిపడి) యెవరువారు?

సంగీ—(ముందుకువచ్చి) భయపడబోకు. మరియెవరూకారు. నీ మేనత్తకొడుకు సంగీతరావు.

లీలా—(ఎదురుగావెళ్ళి కౌఁగిలించుకొని) బావా! నిన్ను చూడడంచేత నాకు బహుసంతోషంగావున్నది. నీవు యిక్కడికి యెలాగు వచ్చినావు? నిన్ను వాకట్లో యెవరూ అడ్డపెట్టలేదా యేమిటి? నిన్ను

లోపలికిరానియ్యవద్దని మానాన్నగారు నౌకర్లతో చెప్పినసంగతి నీకు యిదివరకే తెలుసునుగదా.

సంగీత—నాకూ అదే ఆశ్చర్యకరంగావున్నది. వాకట్లోయెవ్వరూవక్కపిట్టలేదు.

లీలా—యివాళనాన్నగారు నవుకర్లనందరినీ వకచిత్రమైన పని మీాద పంపించినారు. నీవు సంగీతం పూర్తిగా నేర్చుకోకుండా తంజావూరువదిలిపెట్టి అప్పుడేమళ్ళీ వచ్చినావేమి?

సంగీ—నేనుమాగురువువారివద్ద సెలవుపుచ్చుకొని వచ్చినాను. వచ్చేటప్పుడు నాతో నకస్నేహితుణ్ని కూడా తీసుకువచ్చినాను. అతను యిప్పుడు సత్రంవద్దవున్నాడు.

లీలా—(తలయూచి) ఇఖనీవు సంగీతం వదలిపెట్టివెయ్యి. నన్ను వివాహం కావడానికి నీకువక్కటే వుపాయంవున్నప్పుడు యిలాగు నీవు కాలం యెందుకు వ్యర్థంగా పోగొడుతావు?

సంగీ—అవునవును. ఆవుపాయం నాకు తెలుసును. నేను సంగీతపాటకుణ్ని కావడమని నీ అభిప్రాయం. ఆ విషయంలో నీవుయెంత మాత్రమున్ను సంకోచపడవలసినపనిలేదు. నేనుయిదివరకే సంగీతంలో గట్టిగాకృషిచేసి యిఖ వేరేసాధకం అక్కరలేకుండానే మిమ్మలిని మెప్పించి నీచెట్ట పట్టగలనన్న ధైర్యంతోనే యిప్పుడు వచ్చినాను. నా సామార్థ్యాన్ని గురించి నేను యేమి చెప్పను. మీానాన్నగారువచ్చి యిప్పుడు వక్కనిమిషం నాపాటవింటే (సగ్రమతనటించుచు) నా విషయం నేను విశేషంగా చెప్పుకుంటే ఆత్మస్తుతిగావుంటుంది. నేను కొంచెం పాడగలను. మామగారు యెలాగువున్నారు? ఆయన మునపటి వలెనే సంగీతమంటే చెవికోసుకుంటూ వున్నారా? యిప్పుడావుద్రేకం యేమయినా తగ్గిందా లేదా?

లీలా—ఇప్పుడాయనకు సంగీతపుపిచ్చ మునుపటికంటెనూ యీ భయిరెట్లు యెక్కువ ముదిరిపోయింది. ఆయనస్థితిచూస్తే ఆయనకు నిజంగా మతిభ్రమ యెత్తిందేమోనని నాకు తోస్తూవుంటుంది.

సంగీ—పాపం! ఆయనకు యిఖసంగీతంతో మతిపోతుంది.

లీలా—ఈమధ్య మైసూరినుంచి వచ్చిన ఆ గొప్పసంగీతపాటకుడి సంగతి వృత్తాంతపత్రికలలో చదివినప్పటినుంచీ బొత్తిగానే మతిపోయింది. ఆసంగీతపాటకుడి పేరు యెవరూ? యేదో మంచిపేరు జ్ఞాపకంచేసుకుంటాను వుండు. ఆయన పేరు— మొదటిఅక్షరం వీ— విశ్వనాధశాస్తుర్లు కాబోలును.

సంగీ—(నవ్వుచు) విశ్వపతిశాస్త్రిగారా?

లీలా—అవునవును. అదుగో ఆయనసే. ఇప్పుడు మానాన్నగారు యేమిమాటడినా ఆయన సంగీతాన్నిగురించి తప్ప మరియేమీ మాట్లాడరు. రాత్రిళ్ళు నిద్రలోకూడా ఆయన సంగీతాన్నిగురించే పలవరిస్తూవుంటారు. మొట్టమొదటినాటి రాత్రి ఆయనను పిలిపించి సంగీతంపాడిస్తూవున్నట్టు కలగని నిద్రలో బిగ్గిరిగా రాగాలు తియ్యడాని కారంభించేటప్పటికి నాకు భయంవేసి యేదోజబ్బువచ్చిందని వైద్యుడికోసం కబురుపంపించడానికి ప్రయత్నంచేసినాను.

సంగీ—(నవ్వుచు) ఆవచ్చింది మరియేజబ్బూకాదు. కేవల సంగీతపు జబ్బు.

లీలా—చూడు. "మోసపోవద్దురా" అనే సారంగపాణిపదం నేర్చుకొమ్మని నాన్నగారు నన్ను రాత్రిపగలూ వూరికే ప్రాణాలు తీస్తూవున్నారు. అది మంచిదికాదంటే వినరు.

సంగీ—దానిమట్టు యిక్కడ యెవరికైనా వచ్చునా?

లీలా—యెవరికీరాదు. ఆపదం విశ్వనాధశాస్త్రి కాదు— కాదు— విశ్వపతిశాస్త్రిగారు శనివారపుపేట జమీందారుగారివద్ద పాడి

నారట. ఆపాట పట్టుకొని నాన్నగారు నన్ను పాడమంటారు. ఆపదాన్ని కేవలమూ ఆశాస్త్రుల్లగారి ముఖతానే వినవలెనని యెంత ఖర్చయినా యిస్తాను వక్కసారి దర్శనంయిచ్చి పొమ్మని ప్రార్థనపూర్వకంగా ఆయనకు వుత్తరం వ్రాసినారు.

సంగీ—(నవ్వుచు) సర్వసాధారణంగా ప్రతివాళ్ళూ పాడే ఆసారంగపాణిపదం పాడడానికి యెంతోసొమ్ము ఖర్చుపెట్టి విశ్వపతి శాస్త్రుల్లగారిని యిక్కడకు పిలిపిస్తారా? అట్లా యెప్పుడూజరగదు.

లీలా—తప్పకుండా జరుగుతుంది. యీమధ్య నాలుగురోజులు జ్వరంవచ్చి వెళ్ళలేకపోయినారు గాని లేకపోతే నాన్నగారు స్వయంగానే యేలూరువెళ్ళి శాస్త్రుల్లగారిని వెంటబెట్టుకుని రావలెననుకున్నారు.

సంగీ—ఆ పిచ్చివుత్తరానికి యేమిజవాబు వచ్చింది?

లీలా—యేమీ జవాబేరాలేదు. అందుమీద నాన్నగారికి మహాకోపంవచ్చింది.

సంగీ—అలాగైతే ఆయనకోపం నేను శాంతపరుస్తానులే.

లీలా—నీవా? అది యెంతమాత్రమూ సాధ్యంకాదు.

సంగీ—నీవు కొంచెం వోపికచేసి కనిపెట్టివుండు. నేనాయనకు ఆశ్చర్యం కలుగుజేసి ఆసంగీతపాటకుడురాని లోపము కనపడకుండా చేస్తానోలేదో నీవేచూస్తావు. వకవేళ నామాటలు మీతండ్రిగారి చెవులలో చొరకపోయినా నాసంగీతంమాత్రం ఆయనచెవులలో దూరి మనసు కరిగించకుండా మానదు.

గాన—(వెలుపలనుండి) లీలావతీ! లీలావతీ! (అని హెచ్చుస్వరముతో పిలుచుచున్నాఁడు.)

లీలా—పిలవడంలోకూడా ఆరాగంతియ్యడం వింటూవున్నావా? అతడు రాత్రి పగలూ యిదేమోస్తరు. ఆయన యిక్కడకు వస్తూవున్నాడు. నీవాయనకంట పడకూడదు.

సంగీ—అవును. నేనుయీాదొడ్లో తోటలోకివెళ్ళి నీకోసం కని పెట్టుకొని వుంటాను. (అని సంగీతరావు వెళ్ళఁగా లీలావతివీణఁచేతబట్టు కొనుచున్నది.)

[అంతట గానప్రియుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

గాన—అమ్మాయీా! లీలావతీ! నీవువొక్కత్తెవ్వా వున్నావా!

లీలా—(వీణక్రిందపెట్టి) వొక్కత్తెనేవున్నాను.

గాన—యింకాయెవరూ రానేలేదా?

లీలా—రాలేదు.

గాన—(తలుపు వద్దకుపోయి ఆలకించి) వూరుకో.

లీలా—అదేమిటి?

గాన—(చెవియొగ్గి యాలకించుచు) మాటాడకు వూరుకో.

లీలా—నేను మాట్లాడడంలేదు.

గాన—(ఆలకించి సంతోషముతో) అదుగో వాళ్ళువస్తూ వున్నట్టున్నారు.

లీలా—యెవళ్ళు?

గాన—మనవవుకర్లు వాళ్ళను అతనికి యెదురుగుండా పంపించి నాను.

లీలా—యెవరికి యెదురుగుండా? వుత్తరాలు తెచ్చే బంట్రోతుకా?

గాన—(తిరస్కారభావముతో) బంట్రోతుకా? కాదు. ఈ దినం ఆమహానుభావుడి దర్శనముజేసి, ఆయన సేవచేసి, కర్ణోత్సవంగా ఆయన పాటవిని, పరమానందం పొంది కృతార్థుణ్ని అవుతాను.

లీలా—యేమిాా! మీావుత్తరంలో ప్రార్థించిన ప్రకారంగా మీారు యింకా ఆయన వస్తాడనే ఆశతోనే వున్నారా?

గాన—(బొమ్మముడిపెట్టుకొనుచు) మెల్లగా ఆశ అంటావేమి? యేదయినా ఆలోచన యీ హృదయంలో ప్రవేశించిన తరువాత నేనది నెరవేరకుండా వదిలిపెట్టను. (బిగ్గరగా) అతడు రావలెను. ఈరోజున నిశ్చయంగా మనయింటికి వచ్చితీరవలెను.

లీలా—అలాగా?

గాన—మరియెలాగనుకున్నావు! యివేళ నేను వకవుపాయం పన్నినాను. రేపు సాయంకాలం పిఠాపురంరాజుగారి యింట్లో పాట పాడడానికి విశ్వపతి శాస్త్రుల్లుగారు నిన్నటిదినం యేలూరుపడవయెక్కి ధవిళేశ్వరముమీదుగా యీరోజున పిఠాపురంవెళ్ళుతారని నిన్నసాయంకాలం వృత్తాంతపత్రికలో చదివినాను. చదివియేమి చేసినానను కొన్నావు? నానేర్పుచూడు. వక్కమాటు తప్పకుండా దర్శనమిచ్చి ఘంటసేపయినా మాగృహంపావనంచేసి వక్కపాటపాడి మరీవెళ్ళవలసినదని వుత్తరంవ్రాసి మనసవుకర్ల చేతికిచ్చి తెల్లవారుజామునే బండీనీ మనుష్యులనూ ధవిళేశ్వరం పంపించినాను.

లీలా—ఆయన యీదినం మనయింటికివస్తారని తోచదు.

గాన—(బిగ్గరగా) తప్పకుండావస్తారు. రాకతప్పదు. ఆయన మంచిమాటలతో రాకపోతే బలవంతంగానైనా పట్టుకునితీసుకుని రావలసిందని మనసవుకర్లకు గట్టివుత్తరువుచేసినాను.

లీలా—బలవంతంగానా? బలవంతగాలాక్కువస్తే తరువాత జరగబోయే సంగతి ఆలోచించుకోండి.

గాన—నేను ఆలోచించుకోను. నేను యేదయినా వక కార్యం చెయ్యవలెనని వుద్దేశించుకుంటే అదిచెయ్యడమే కాని తరువాత దాని వల్ల యేమిజరుగుతుందో యెప్పుడూ ఆలోచించుకోను. అవతల వెయ్యి వచ్చినాపోయినా నేను తలపెట్టిన కార్యంముందుగా జరగితీరవలెను. నా మాటకు తిరుగులేదు. యీపాడుజ్వరం మూలంగాగాని లేకపోతే

యీావుదయాన్ని ధవళేశ్వరం నేను స్వయంగానే వెళ్ళివుందును. ఆయ నను చూచిన దాకా నాకుయేమీా తోచకుండావున్నది. (ఆలకించి) ఈమాటు పొరబాటులేదు. (సంతోషముతో) బండీచప్పుడువినపడుతూ వున్నది. ఆయన వస్తూవున్నాడు. వస్తూవున్నాడు.

[అప్పుడు తొందరగా గోవిందుఁడు ప్రవేశించుచున్నాఁడు]

గాన—గోవిందా! గోవిందా! యేమి? మీా రాయనను తీసుకుని వచ్చినారా?

గోవిం—తీసుకునివచ్చినాము. అతడైతే తప్పించుకుని పారి పోవడానికి చాలా ప్రయత్నంచేసినాడుకాని మేము పోనియ్యకుండా ముగ్గురమూ మీాదపడి కాళ్ళూచేతులూ కట్టి బండీలో పడవేసినాము.

గాన—మంచిపనిచేసినారు. మీాకాయన యెక్కడ దొరికినాడు? పడవలు దిగేచోటనా? సత్తరువువద్దనా?

గోవిం—ఆరెండుచోట్లనూ కాదు. కాలవవడ్డున కల్లుదుకాణం కాడ పట్టుకున్నాము. అతడక్కడ నిలుచుండి పిఠాపురం వెళ్ళడానికి చామర్లకోటపడవమీాద కేవుయెంత పుచ్చుకుంటారని అడుగుతూ వున్నాడు. (నవ్వుచు) అతడు నిజంగా యేదో తక్కువకులంవాడుగా కనపడుతూవున్నాడు గాని వేషంవల్ల గొప్పవాడుగాయెంతమాత్రమూ కనపడడంలేదు. ఆయనవద్ద బట్టలమూటా గొడుగూ తప్ప మరియేమీా వస్తువులు లేవు.

గాన—సరి సరి నాకు తెలిసింది. అతడు పెద్దవేషంతో వెళితే దోవపొడుగునా పాడడానికి యెవరయినా పట్టుకునిపోతారని మారువే షం వేసినాడు. ఆయనను మీారు యెలాగు ఆనమాలుపట్టినారు?

గోవిం—నేను తిన్నగాదగ్గిరకువెళ్ళి చెయ్యిపట్టుకొని మీాపేరు "విస్సప్పశాస్త్రుర్లు" కాదాఅని అడిగినాను. అడిగేటప్పటికి అతడు తెల్ల పోయి నా కేసి గుడ్లగూబలాగు తేరిపారచూచి "నాపేరుసీకు యెట్లా

తెలిసింది?' నాపేరునీకు యెట్లా తెలిసింది? అని ఆశ్చర్యపడి నిలుచున్నాడు. "అదంయమీాకెందుకు? మీారు వక్కపాటపాడుతారా? మీాకు సంగీతం బాగావచ్చునని విన్నాను." అని నేను బదులుచెప్పినాను. 'నన్ను కదలకుండా వుత్తరాది పిశాచంలాగు పట్టుకున్నావు నాచెయ్యి వదులు. నేను కొంచెం పదాలుపాడగలనుగాని నేను యిప్పుడే భోంచేసి పిఠాపురం వెళ్ళాలెను. తిండిలేకుండా పాటలుపాడుతూ కూర్చోవడానికి నాకుతీరదు." అని చెయ్యివదుల్చుకుని పోబోయినాడు.

గాన—(నవ్వుచు) నీవుమహాబాగాకనుక్కున్నావు. బుద్ధంటే ఇలాగు వుండవలెను.

గోవిం—నాకు నిజం తెలిసిపోయింది. మీారు చెప్పిన సంగీత పాటకుడు యితడేనని నాకు తెలియడంతోటే, ఆయనకు మీానమస్కారాలు చెప్పి తిన్నగావచ్చి బండీలో కూర్చోమని మంచిమాటలతో చెప్పినాను. ఆయన నామాటలు లక్ష్యం చెయ్యక బండీలోకిరాకుండా తప్పించుకుని పోవడానికి చూడడమే కాకుండా కేకలువేసి నలుగురినీ పోగుచేసి తగవుపెట్టడానికికూడా ప్రయత్నంచేసినాడు. అయితే నేనా సంగతి కనిపెట్టి మీాబండివాడికిన్నీ బంట్రోతుకున్ను సంజ్ఞచేసేటప్పటికి, వామనుడున్ను మాధవుడున్ను పిడుగుల్లాగు మీాదపడి అతనినోటి వెంబణ్నా మాటవచ్చేలోగా కాళ్ళూచేతులూ విరిచికట్టి అతణ్ని బండిలోపడవేసి మళ్ళీఅక్కడనిలవకుండా బండి వక్కపరుగున తోలుకుని వచ్చినారు.

గాన—బహుబాగా చేసినారు. నవుకర్లంటే మీావంటివాళ్ళు వుండవలెను.

[అవతలనుండి పిలుపులు వినఁబడుచున్నవి]

గోవిం—అరుగో మనవాళ్ళతణ్ని లాక్కువచ్చినారు.

విస్సప్పపాత్రుఁడు—(వెలుపలనుండి) ఓపళువుల్లారా! నన్ను వదిలి పెట్టండి వదిలిపెట్టండి.

లీలా—(తనలో) నేనుపరుగెత్తుకునివెళ్ళి బావతోచెప్పివస్తాను.

[అని వెళ్ళుచున్నది.]

(మాధవుఁడును వామనుఁడును ముందుకు త్రోయఁగా వారితో పెనఁగు లాడుచు, చంకనుమూటయు చేతిలోగొడుగును పట్టుకొని విస్సప్ప పాత్రుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

విస్స—(భయముతో వడఁకుచు) నన్ను వెళ్ళనియ్యండి. నన్ను వెళ్ళనియ్యండి. నేను యేమీచెయ్యను.

గాన—ఆయనవస్తాడు. మీరువదిలి పెట్టండి.

విస్స—(ముందుకు నడచుచు) నేను నిస్సందేహంగా దొంగల చేతులోపడ్డాను. ఈప్రాంతములలో మహాచెడ్డదొంగలువున్నారని నేను విన్నసంగతి ప్రత్యక్షంగా నాకే అనుభవంఅయింది. వీళ్ళు నావస్తువులు దోచుకుని నన్ను యిక్కడ చంపివేస్తారు.

గాన—(సేవకులతో) ఈయన తప్పించుకొని పారిపోకుండా యీతలుపులూ కిటికీలూ అన్నీ వేసిరండి. (అని సేవకులయొద్దకు వెళ్ళు చున్నాఁడు.)

విస్స—అయ్యో! నేను పాలిగూట్లోపడ్డ యీగలాగైనాను. ఇఖవీళ్ళతో పోట్లాడితే కార్యంలేదు. ఈక్రూరుడు దొంగలగుంపు కాబోలును. ఈ ముసలివాడి మొఖంచూస్తేనే నాకు భయంవేసి ప్రాణాలు పోతూవున్నవి.

గాన—ఓరీ! యిఖమీరు వెళ్ళిపోండి. (సేవకులుపోవుచున్నారు)

విస్స—(తనలో) నన్ను చంపినతరువాత పాతిపెట్టడానికి దొడ్లో యెక్కడనో గొయ్యి తవ్వడానికి వాళ్ళను పంపివేసినాడు. సందేహం

లేదు. నేను యెన్నాళ్లో కష్టపడి సంపాదించుకొని మొలనువుంటే పోతుందని చంకనుూటలో పెట్టుకొన్న యాభయిరూపాయల వెండి మొలతాడూ నేడుపోతుంది.

గాన—(వినయముతో దగ్గరకువచ్చి) స్వామీ! స్వాగతము. విశ్వపతిశాస్త్రిగారికి స్వాగతము.

విస్స—దూరంగావెళ్ళండి. మీ సంస్కృతం నాకు తెలియదు. నన్ను ముట్టుకోకండి. (తనలో) ఈకిరాతుడు నవ్వుతూవున్నాడు. వీడి విషపునవ్వు చూడడంతోటే నావళ్ళు నీరవుతూవున్నది.

గాన—(పాదము మొదలుకొని శిరస్సువఱకును జూచి చిరినవ్వు నవ్వుచు) ఏదీ? "మోసపోవద్దురా" (అని పాడుచున్నాఁడు.)

విస్స—(ఉలికిపడి) నాజోలికిరాకు. (తనలో) ఈకిరాతుడు పిట్ట తనవలలో పడ్డదని సంతోషంగా పాడుతూవున్నాడు. (వికారముగా) హా దైవమా! ఏమిచేతును?

గాన—(దగ్గరకు జరుగుచు) వక్కసారి—

విస్స—వద్దువద్దు (అని వెనుకకు తొలఁగు చున్నాఁడు.)

గాన—ఈలాతప్పించుకుంటే తప్పదు. (అని గొడుగు చేతిలో నుండి లాగుకొని బల్లమీద పెట్టుచున్నాఁడు.)

విస్స—(తనలో) ఇతడు తనపని ఆరంభించినాడు.

గాన—(చిఱునవ్వునవ్వుచు వినయముతో) మాయింటికి మిమ్ము లిని రప్పించిన మార్గంచూస్తే మీకు సందేహంలేకుండా అమృతం గానే వుండివుంటుంది.

విస్స—(తనలో) యిల్లునడంకంటె దీన్ని మనుష్యులబోనంటే బాగావుంటుంది.

గాన—ఇందులో తప్పితమంతా మీదేకాని నాదికాదు. మీరు నాఫు త్తరానికి జవాబు వ్రాసినారుకాదు.

విస్స—యేమివుత్తరమో నేనుయెరుగను. నాకువుత్తరమేరాలేదు.

గాన—(నవ్వుచు) నేనుయెరుగుదును. సాధారణంగా వుత్తరాలకు జవాబు వ్రాయనివారు చెప్పేసబబుయిదే.

విస్స—ఓదొంగలపెద్దా! నీతో నేను ప్రమాణపూర్వకంగా చెప్తాను నాకు వుత్తరం యేమీ రాలేదు.

గాన—దొంగలపెద్దా? చివరకు నావే దొంగమాటలకింద కట్టివేసినారా? ఈపరాచికాలు మానివేసి యిఖమనం పెద్దమనిషితరహాగా మాట్లాడుదాము.

విస్స—ఇంతకంటె పెద్దమనిషి తరహాగా మాట్లాడడం నా చేతకాదు.

గాన—మీరు యీదారిని వెళుతూవున్నారన్న సంగతి నాకు తెలియడంతోటే—

విస్స—(ముఖము తుడుచుకొనుచు) మీ మాటలువింటే నాకు వళ్లు చెమటపడుతూవున్నది.

గాన—(నవ్వుచు) బాగావున్నది. కానియ్యండి కానియ్యండి. మీకు సుతి కావలెనా?

విస్స—నాకు సుత్తి అక్కరలేదు. నేను బాడితతో పనిచేసుకుంటాను.

గాన—(తనలో) బాడితఅంటే వీణెఅయివుంటుందా? మరియేదయినా దక్షిణదేశపు తంబూరా అయివుంటుందా? (బిగ్గరగా) దేనితోనో వకదానితో రానియ్యండి పయికిరానియ్యండి. సంకరాభరణం.

విస్స—(అద్భుతపడితనలో) ఇతడు నాదగ్గిర నగవున్నసంగతి కూడా కనిపెట్టినాడు. ఆభరణమంటూవున్నాడు. ఇతని అభిప్రాయం నా వెండిబిళ్ళల మొలతాడని కాబోలును. (బిగ్గరగా) నావద్ద ఆభరణంలేదు.

గాన—శంకరాభరణము. రాగము.

విస్స—(భయముతో తనలో) ఇతను యెక్కడివాడో అసాధ్యుడులాగున్నాడు. ఆభరణంసంకలోవున్న సంగతికూడా గ్రహించినాడు! ఆభరణం యివ్వకపోతే నన్ను రాగాలు పెట్టేటట్టు చేస్తానంటు వున్నాడు.

గాన—రాగ మారంభించకుండా యేమిటో ఆలోచిస్తువున్నారేమిటి? శంకరాభరణము.

విస్స—(భయముచేత వడకుచు) ఇతడు మళ్లీ తన పని కారంభిస్తూవున్నట్టున్నాడు. అయినాకానీ యితనిముఖంచూస్తే మంచివాడులాగు కనపడుతూ వున్నాడు. ఇతనితో కొంచెం మంచిమాటలాడి చూస్తాను.

గాన—(చంకను తగిలించియున్న మూటమీద చేయివేసి) మీకిది భారంగా వున్నది. నేను తీసిదాస్తాను.

విస్స—(మూటనుగట్టిగా పట్టుకొని) అక్కరలేదు. నాదగ్గిరనే వుంచుకుంటాను.

గాన—అలాకాదు. ఇలా నాచేతికివ్వవలెను. (అని బలవంతముగా మూటలాగుకొని బల్లమీద పెట్టుచున్నాడు.)

విస్స—(తనలో) సందేహంలేదు. ఇఖనాబొడ్డుకొంకు రూపాయలుకూడా శీఘ్రంగానే వెళుతవి.

గాన—ఆరంభించండి. (విస్సప్పపాత్రుని బలవంతముగా తీసికొనిపోయి కుర్చీమీద కూర్చుండబెట్టి) ఎలాగైతేయేమి మీరు యిక్కడికి వచ్చినందుకు నాకుబహు సంతోషంగావున్నది. మీకు నారదుడూ తుంబురుడూ గంధర్వులూ అప్సరసలూ యెవరూచాలరు.

విస్స—(వడకుచు తనలో) ఓస్సి! వీళ్ళందరూ యెవరు? వీళ్ళంతా యీసరదారు కిందవున్న దొంగలు కాబోలును. యింతమందక్కర

లేదు. నాప్రాణానికి యిందులో వక్కడుచాలును. అయినా యితణ్ని మంచిమాటలతో బతిమాలుకుని చూస్తాను. (బిగ్గరగా) అయ్యా! మీ కాళ్ళకు మ్రొక్కుతాను. నన్ను విడిచి పెట్టండి.

గాన—(నవ్వుచు) మీరుదొంగ వేషంవేసి నావద్దనుంచి తప్పించుకుని పారిపోవడానికి చూస్తూవున్నారు. మీ వేషాలు నాదగ్గిరసాగవు. నేనుదొంగలకు గురువును. నాపని యెలాగు చెయ్యవలెనో నాకు బాగా తెలుసును.

విస్స—(తనలో) నీపనిలో నీవుగట్టినాడవని నాకు తెలుసును.

గాన—(నవ్వుచు) మాసినబట్టలు కట్టుకొని యీబికారివేషం వేస్తే నేను మిమ్మలిని కనుక్కోలేక పోతాననుకున్నారా?

విస్స—అనుకోలేదు. మీది అఖండశక్తి. ప్రయాణంమూలంగా బట్టలుమాసినవి. (తనలో) వున్నదేమో పుచ్చుకొనేవాడికి నావేషం సంగతియెందుకు? ఇంకానావద్ద యేమివున్నవో కనుక్కోవడానికిమాట్లాడుతూ వున్నట్టున్నాడు.

గాన—యిఖమన మీవృథాకాలక్షేపం మానివేసి మన పని చూచుకుందాము. నేను మిమ్మల్ని యిక్కడకు యెందుకు రప్పించినానో మీకు తెలియనే తెలుసును.

విస్స—నేను మనస్సులో వూహచేసుకున్నాను.

గాన—అలాగయితే వెంటనే మొదలు పెట్టండి.

విస్స—ఏమి మొదలుపెట్టను?

గార—రూపకతాళము, దరువు.

విస్స—(తనలో) అయ్యో! యితడు నారూపాయల సంగతికూడా కనిపెట్టినాడు. ఇతనిమాటలు కొంచెం యీసగావున్నవి. రూపాయ అవడానికి రూపకమంటూ వున్నాడు. రూపాయలు యివ్వకపోతే నన్ను

వక తాళంవేస్తాడట. నకదరువు వేయిస్తాడట. ఇతనివన్నీ సఖం సఖం మాటలు.

గాన—ఇఖజాప్యం చెయ్యకూడదు. నేను చెప్పినపని తక్షణం చెయ్యవలెను.

విస్స—నేను చెయ్యను.

గాన—నాకు కోపం తెప్పించకండి. మీరు నేను చెప్పినట్టు వెంటనే చెయ్యకపోతే నేను జ్వరంచేత బలహీనుణ్ణిగా వున్నా వక్క-సారి లోపలికివెళ్ళివచ్చినానంటే మీచేత నేనుబలవంతంగాచేయించగలను.

విస్స—(తనలో) ఇందాకటి దుర్మార్గులవందరినీ పిలుచుకుని వస్తాడు కాబోలును.

గాన—ఈ యింటి తలుపులూ కిటికీలూ అన్నీ వేసివున్నవి. మీకు తప్పించుకు పోవడానికి శక్యంకాదు.

విస్స—(దీనత్వముతో) ఓనాయకుడా!

గాన—(కోపముతో) నన్ను నాయకుడాగీయకుడా అని పిలువవద్దు. మీకు ఆలోచించుకోవడానికి రెండు నిముషాలు అవకాశం యిచ్చినాను. యీరెండు నిముషాలలోనూ బాగా ఆలోచించుకుని నేనుచెప్పినట్టు చేసేదీ చెయ్యనిదీ యేదోవకటి చెప్పండి.

[సంగీతరావు ప్రవేశించి వెనుకనుండి వినుచున్నాఁడు.]

విస్స—నాప్రాణాలమీదికి వచ్చింది. ఓ నాయకుడా! యిటువంటి విషయంలో ఆలోచించుకోవడానికి నాకు రెండునిముషాలా?

గాన—ఇఖనాయకుడూ గీయకుడూ వదిలిపెట్టండి. మీకు యిప్పుడే తెలియచెపుతూవున్నాను. నేను చెప్పినట్టుచేస్తేనేకాని మీరు యీస్థలాన్నుంచి ప్రాణాలతో వెళ్ళరు. (అని కోపముతో వెళ్ళుచున్నాఁడు.)

విస్స—ఇతను యింతదుర్మార్గానికి పడికట్టినతరువాత యీరూపాయలమాట కూడా యివ్వకతప్పదు. (అని బొడ్డుకొంగుమూట తడవుచున్నాఁడు.)

సంగీ—(ముందుకువచ్చి నీవుతట్టి నీవు ఆయనచెప్పినట్టు చెయ్యకూడదు.

విస్స—(భయముతో వెనుకకుతొలఁగి) అయ్యో! మరివకకొత్తవాడు వచ్చినాడు.

సంగీ—(తనలో) నాపాటవినకుండా నామామగారుముందుగా యితనిపాటవింటే అంతాచెడిపోతుంది. (బిగ్గరగా) అయ్యా! మీరు యిక్కడకు వచ్చినసంగతి నేను యిప్పుడేవిన్నాను. నేను ప్రవేశించిన పనిలో మరియెవరూ ప్రవేశించకూడదు.

విస్స—(అద్భుతపడి అర్థము తెలియక) అలాగా? (తనలో) యితడు మరివక దొంగలగుంపుకు నాయకుడుకాబోలును. వీరిద్దరికిన్నీ పడనట్టువున్నది? వీరియిద్దరి మధ్యనూ నేను చావవలసివచ్చింది.

సంగీ—నామాటలకర్థం మీరు బాగా తెలుసుకోండి. మీరు తొందరపడి ఆయన చెప్పినట్లు చేశారంటే మిమ్మల్ని చంపుతాను.

విస్స—నన్నా చంపడం? వద్దు వద్దు. మీకే యిస్తాను.

సంగీ—(ఆశ్చర్యముతో) యేమియిస్తారు?

విస్స—యిరవై రూపాయలూను.

సంగీ—(తనలో) ఇప్పుడు నాకు తెలిసింది. తాను ముందుగా పాడితేనాకు వచ్చే సొమ్ము పోతుందంటానన్కొని యీరాత్రి తనకు దొరికే యిరవయి రూపాయలూ నాకు యిచ్చివేస్తానంటూ వున్నాడు. ఇఖమాటల కవకాశంలేదు. (బిగ్గరగా) నాకు రూపాయలతో పనిలేదు. అవిమీయిష్టం వచ్చిన వారికి యిచ్చుకోండి. జాగ్రత యిప్పుడే తెలియ చెపుతూవున్నాను. నేను యిప్పుడు చెప్పినట్టు మీరు చెయ్యకపోతే

నేను చెప్పినంత పనీ చేసితీరుతానుసుమండీ. (అని దొడ్డిగుమ్మమున తోటలోనికి వెళ్ళుచున్నాఁడు.

విస్స—(మతిచెడి) నాకు మతిలేదు. యిదంతా యేమిటోనాకు తెలియడంలేదు. మొట్టమొదట నన్ను కాళ్ళూచేతులూకట్టి బండీలో వేసి యీడ్చుకుని వచ్చినారు. అవతల ఆముసలివాడు వచ్చియేమోమోఅని పోయినాడు. యిప్పు డీపడుచువాడు నన్ను చంపుతానని బెదిరిస్తూవున్నాడు. ఇప్పుడువాళ్ళకయినా పిచ్చియెత్తి వుండవలెను. నాకయినా పిచ్చియెత్తి వుండవలెను. అడుగోమళ్ళీ ఆముసలిముండా కొడుకు వస్తూవున్నాడు.

[చేతిలో పెద్ద పట్టాకత్తిని పట్టుకొని గానప్రియుఁడు
ప్రవేశించు చున్నాఁడు.]

గాన—(తనలో) ఈకత్తీ చూడడంతోటే యితనికి బుద్ధి వస్తుం దనుకుంటాను. (బిగ్గరగా) నేను చెప్పిన రెండునిముషాలూ అయిపోయినవి.

విస్స—(కత్తిచూచి త్రుళ్ళిపడి) ఓయిదేవుడా! యితడు కత్తి కూడా తీసుకుని వచ్చినాడు.

గాన—మీరు ఆలోచించుకున్నారా? సిద్ధంగావున్నారా?

విస్స—(తడబడుచు) ఆ. ఆ. ఆలోచించుకున్నాను. సిద్ధంగా వున్నాను. ఆకత్తీ దూరంగాపెట్టి మాట్లాడండి.

గాన—అలాగే. (అని కత్తిక్రిందపెట్టి) మీకు తుదకు యింత సేపటికి వివేకం వచ్చినందుకు సంతోషంగా వున్నది. (నవ్వుమొగముతో) ఇప్పు డంతా సిద్ధంగావున్నది. మావాళ్ళందరూ కనిపెట్టుకుని వున్నారు.

విస్స—(భయముతో) నాకోసమా? యెందుకు? పాతిపెట్టి పయిని మన్ను వెయ్యడానికా?

గాన—మీమాటలేమిటో నాకు తెలియడంలేదు. మీకు బట్టలు సిద్ధంగావున్నవి.

విస్స—(తనలో) వీళ్లు నాకు బట్టలూ పువ్వులూ అలంకరించి యేదో దేవతకు బలిపెడుతారు కాబోలును. (బిగ్గరగా) యేమిబట్టలు?

గాన—మీరు ధరించుకోవడానికి తెల్లబట్టలు. మీరు వస్త్రాలు ధరించుకొని వచ్చి యేదీ వక్కసారి సురట—

విస్స—(తనలో) సురంటే కల్లు. నాకు కల్లుకూడా పోస్తారు కాబోలును. నాకు యిష్టంలేదు. (బిగ్గరగా) అదివద్దు.

గాన—అనికాకపోతే మరివకటాయెను, "నారాయణగౌళ"

విస్స—(తనలో) "నారాయణా" అని హరినామస్మరణ చేసుకోమంటూ వున్నారు. ఇక వీళ్ళు నన్ను చంపివేస్తారు. నిశ్చయం.

గాన—'ఏకతాళము' 'అఠాణా' లేకపోతే 'జంపె' 'హుసేని'

విస్స—(తనలో) ఓరి వీడిభావకాలా! సగం సగం మాటలు చెప్పి నన్ను చంపుతూవున్నాడు! అయినా కానీ నాకు యితనిమాటలు అర్థమవుతూవున్నవి. అవతల యెవరినో కూర్చుండబెట్టి నాకు తెలియదని హిందుస్థానీమాట లంటూవున్నాడు. అఠణాలంటే యెనిమిదణాలు ఏకతాళంఅంటే వక్కతాళం వెయ్యడం. మొట్టమొదటి దానికి నన్నువక్క దెబ్బకొడితే యెనిమిదణాలు యిస్తానని తాత్పర్యం హుసేనా? ఇదియెవరో సాహేబుపేరు. జంపె తెలుస్తూనేవున్నది. సాహేబును పిలిచి నన్ను చంపుమంటూవున్నాడు. (బిగ్గరగా) ఓమహారాజా! నన్ను చంపకు. నీవు చెప్పినట్టు చేస్తాను.

గాన—నీవు మహాచెడ్డవాడవు—ఓగోవిందా!

[గోవిందుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

గోవిం—అయ్యా! ఏమిసెలవు?

గాన—ఈయనకు యిప్పటికి జ్ఞానంవచ్చింది. ఈయన అలసి వచ్చినాడు. ఈయనను లోపలికితీసికొనిపోయి మంచిబట్టలు కట్ట బెట్టి ఫలహారం పెట్టించు.

విస్స—నాకు మూర్ఛవచ్చేటట్టువున్నది.

గాన—అన్నీ పోతవి. రెండుపూరీలుతిని మిరియాలచారు తాగండి.

విస్స—మిరియాలచారక్కరలేదు. నాకు దాహం వేస్తూవున్నది. గేదెమజ్జిగ కావలెను.

గాన—వద్దువద్దు. మజ్జిగతాగితే గొంతుకపోతుంది. అదికావలిస్తే తరువాత—

విస్స—ఏమయిన తరువాత?

గాన—ఒక్కరాగం తీసిన తరువాత.

విస్స—(తనలో) ఈముసలివాడిది రాతిహృదయం. ఇతడు నన్ను యిప్పుడు వేళాకోళాలు చేస్తూవున్నాడు.

గాన—(విస్సప్పపాత్రుని త్రోయుచు) ఇక ఆలస్యంచెయ్యక వేగిరంవెళ్ళండి. (అని లాగుచున్నాఁడు.)

విస్స—(తనలో) ఇతనిచన్నీ కోతిచేష్టలులాగు వున్నవి. నాకు ఆకలివేస్తూవున్నది. తరువాత యేమయినా కడుపునిండా భోజనంచేసి వస్తాను. (బిగ్గరగా) తిమ్మన్నగారూ! నమస్కారము.

(అని గోవిందునివెంటఁ బోవుచున్నాఁడు.)

గాన—తిమ్మన్నగారా? ఇది ఎట్టిమోటమాట. ఇతడు నాతో మోటసరసాలాడుతూ వున్నాడు. అయినా కానీగొప్పవాళ్ళదగ్గిర కూడా యేవో లోపాలువుంటవి. మనం క్షుద్రాలు పాటిగాపట్టరాదు.

[ప్రక్కగదిలోనుండి లీలావతి ప్రవేశించుచున్నది.]

లీలా—నాన్నగారూ! యిక్కడ మీరువక్కరే వున్నారా?

గాన—అమ్మాయీ! రా. ఆయన పాడడానికి వప్పుకున్నాడు. ఆయన పాటవింటే నేడు మనం కృతార్థులమవుతాము. ఆయన సంగీతం కర్ణరసాయనంగా విందాము. నీవు యిక్కడనుంచి కదలకు. నేను వెళ్ళి బహుమానం నిమిత్తం రూపాయలసంచీ పట్టుకునివస్తాను.

(అని వెళ్ళుచున్నాడు.)

లీలా—అలాగయితే యిప్పుడువక్క నిముషమయినా వృథాగాపోగొట్టరాదు. (అనిదొడ్డిగుమ్మము వద్దికిపోయి మెల్లగాపిలిచి)బావా యిలా లోపలికిరా. నాన్నగారు వెళ్ళినారు.

[సంగీతరావు ప్రవేశించుచున్నాడు]

సంగీ—ప్రియురాలా! లీలావతీ! యిందాకా నీతోచెప్పిన నా స్నేహితుణ్ని చూచితివా? ఇతడు సంగీతమునందు నిధి. [అనిరమ్మని చేసైగ చేయుచున్నాడు.]

[అంతట సుమతి ప్రవేశించుచున్నాడు]

సుమ—అమ్మా! నమస్కారము.

సంగీ—నేను యిప్పుడు మీతండ్రిగారి వినోదం నిమిత్తం పాట పాడడంలో నాకు సహాయం చెయ్యడానికి యితడు యింతదూరంనాతో కూడా వచ్చినాడు.

లీలా—ఈయన సుగుణసంపత్తికి నాకు బహుసంతోషంగా వున్నది.

సుమ—అమ్మా! అది మీవిషయంలో నేనవవలసినమాట.

లీలా—(సంగీతరావుతో) నీవు వెంటనే పాడడానికి సిద్ధంగా వుండవలెను. నీప్రతిపక్షి పాటపాడడం నిమిత్తం బట్టలు వేసుకోవడానికి లోపలికి వెళ్ళినాడు. నాన్నగారు ముందుగా అతనిపాట వింటే—

సంగీ—నాకాభయంలేదు. నేనతనినోరు కట్టిపెట్టినాను. (నడుచుచు) సుమతీ! లీలావతీ! యీగదిలోకిరండి. ప్రియురాలా! నీవీణె నాకియ్యి. (అని ప్రక్కగదిలోనికి వెళ్ళుచున్నాడు.)

లీలా—ఇదిగో వచ్చి వీణయిస్తాను. (అని ముగ్గురును గది లోనికి వెళ్ళుచున్నారు.)

[అప్పుడు మంచిబట్టలు వేసికొని చేతులలో పూరీలదొంతరలతో
విస్సప్పపాత్రుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

విస్స—(పూరీలునములుచు) వీళ్ళవుద్దేశం యేమోకాని నన్ను గొంతుకదాకా మేపినారు. నన్ను యే దేవతకయినా బలియిస్తారేమో! పోనీ. దేవుడు నొసటవ్రాసిపెడితే యేదీతప్పదు, మనస్సులో విచారానికి చోటియ్యరాదు. అందుచేత నేను ధైర్యంగావుంటాను. వీళ్ళు యేమయినా దౌర్జన్యంచెయ్యడాని కారంభిస్తే దొంగలనీ చంపుతూ వున్నారనీ కేకలువేసిన కార్యంలేదు. వీళ్ళు చాలామందివున్నారు. యేలాగూ నన్నువదలిపెట్టరు. ఇఖ నాచావునిశ్చయం. ఇదే నాఆఖరు భోజనం గనుక కడుపుపట్టినంత తిని మరీచస్తాను.

(అని పూరీలు వేగిరవేగిరముగా తినుచున్నాఁడు.)

[మంచిబట్టలు కట్టుకొని చేతిలో రూపాయలసంచిని పట్టుకొని
గానప్రియుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

గాన—(విస్సప్పపాత్రుని తేఱిపాఱఁజూచి) ఇప్పుడు మీరు మారువేషంపోయి యెప్పటిరూపంతో కనబడుతూ వున్నారు. (పూరీలునములుచుండుటచూచి) ఇదేమిటి? మీరు యిప్పుడు యేమిచేస్తూ వున్నారు.

విస్స—(నములుచు) మీరు తినమన్నారు గనుక బలం చెయ్యడానికి పూరీలు తింటూవున్నాను.

గాన—అతి విస్తారంగాతింటే గోధుమపిండి అరగదు.

విస్స—నాకు యితరులది యెంతతిన్నా అరుగుతుంది. నేనురాళ్ళు తిని జీర్ణం చేసుకోగలను.

గాన—ఇన్ని తిన్నతరువాత మీరు గవ్వకు పనికిరారు. మీ కంఠంపోతుంది. (అని చేతిలోని పూరీలు లాగుకొనుచున్నాడు.)

విస్స—(వడఁకుచు) అయ్యో! భగవంతుడా! (తనలో) వీళ్ళు యీపూరీలలో యెవరినో చంపవలెనని విషంపెట్టినారు కాబోలును. పొరపాటున తిని నాచావుకు నేనే మందుపుచ్చుకొన్నాను. (మూర్ఛిల్లుచు గద్గదస్వరముతో) అయ్యా! వేగిరం వైద్యుణ్ని పిలిపించండి. మందు తెప్పించండి.

గాన—మీగొంతుక అప్పుడేపాడయిపోతూవున్నది. స్వరం బాగారావడంలేదు. అయినాకానీ మీకంఠస్వరం బొత్తుగా చెడిపోక ముందే వక్కసారి నన్ను బాగా విననియ్యండి.

విస్స—(చెవిచెంతఁజేరి బిగ్గరగా అఱచుచు) ఓ-ఆ-ఊ-కీ-కే- ఇక చాలునా? మీకు తృప్తి కలిగిందా?

గాన—ఒకమోస్తరుగా వున్నది. స్వరం కొంచెం బాంగుగా వున్నది. అయినా కానీ ఫర్వాలేదు. ఏదీ? వరాళి, రూపకము.

విస్స—(తనలో) అయ్యో! యితడు మళ్ళీ మొదటికి వచ్చినాడు. వరాలూ రూపాయలూ, తెమ్మంటూ వున్నాడు. నన్ను వీళ్ళు యెలాగూ చంపకమానరు. నేను రూపాయలు యివ్వను.

గాన—ఇఖ వ్యర్థకాలక్షేపం పనికిరాదు. ఇదివరకే కాలమంతా వృథాగా పాడయిపోయింది. వేగిరం కానియ్యండి. తక్షణం ఆరంభించకపోతే—(అని బల్లమీదనున్న పట్టాకత్తిని తీయుచున్నాఁడు.)

విస్స—వద్దువద్దువద్దు. అది కిందపడవెయ్యండి. మీరు కోరినట్టు చేస్తాను.

గాన—(సంతోషముతో) నాకు బ్రహ్మానందముగా వున్నది. (రూపాయలమూటను చూపి) ఇదుగో మీబహుమానము, నారు రూపాయలు.

విస్స—(అద్భుతపడి) నూరురూపాయలా!

గాన—(వినయముతో) మీగొప్పతనానికి యిది యెంతమాత్రమూ అర్హమయినది కాదని నాకు తెలుసునుగాని నాభక్తినిబట్టి మీరిది అంగీకరించవలెను.

విస్స—మీమాటలు నాకు బోధపడడంలేదు. మీరు యీ నూరురూపాయలూ నాకు యెందుకోసం యిస్తారు?

గాన—మీకంతా తెలుసును. మీరు వూరికే కాలయాపనం చెయ్యకండి. (అని బలవంతముగా తీసికొనిపోయి బల్లమీదనున్న వీణె వద్ద కూరుచుండఁబెట్టి వీణెమెట్లమీద నాతని వ్రేళ్లు మోపి) కానియ్యండి కానియ్యండి. (అని తానుపోయి కుర్చీమీద కూరుచున్నాఁడు.)

[అప్పుడు చేరువగదిలోనుండి సంగీతరావుపాడఁగా దివ్యమయిన పాట వినఁబడుచున్నది.]

పున్నాగవరాళిరాగము—అట చాపుతాళము.

పల్లవి

మోసపోవద్దురా—వేశ్యల—మోహాము పట్టిదిరా.

అనుపల్లవి

కాసుపో మూలమిదేరా—చెలికాడ! యింతటనైన మేలుకోరా.

చరణములు

౧. దానితల్లి చెడ్డతొత్తు దానన్నతమ్ము డింద్రజిత్తు
దానిసోదరిపలువవిత్తు దయలేకతీసె హంసలనత్తు మోస.

౨. ఉప్పుచట్టి నమ్మించు చెవులనున్నది కుదువపెట్టించు
అప్పులపాలు చేయించు అదిమైతే తెమ్మనిచాలకోపించు మో.

3. ఇంటిపనులన్నీ చేయించు నో రెత్తితే కూయవద్దనిమాయించు
గొండుకాడై చరియించు వేణు గోపాలనినుగూడి రతుల
మెప్పించు మోస.

విస్స—(అద్భుతపడి తనలో) ఇతడు నన్ను పాడుమంటాడు. నాకు పాటచేతకాదు. అయినాకానీ యితడు యేమి చేసిపోతాడోనని టింగుటింగు వీణెవాయిస్తూ పాడుతూ వున్నట్టు నటిస్తూ వున్నాను. ఇప్పుడు యెక్కడనుంచో తమాషాగా సంగీతం వినపడుతూవున్నది. ఇది యింద్రజాలంలాగు వున్నది.

గాన—(కన్నులు మూసికొని తాళమువేయుచుతలయూచుచు) వహ్వావహ్వా! భళీభళీ! మేలుమేలు! శాబాసుశాబాసు! పాట యిలా వుండవలెను. ఈపాటకు మోళ్ళు చిగిరిస్తూవున్నవి.

విస్స—(యథాప్రకారముగా వ్రేళ్ళుకదల్చుచు నోరుమెదల్చుచు తనలో) నేను యిక్కడ యేదో దయ్యాలయింట్లో వున్నాను. అయినా కానీ యితడు నాకేమీ హానిచెయ్యకుండా వుండడానికి వీణవాయిస్తూ పాడుతూవున్నట్టు నటిస్తాను.

గాన—నేడు దివ్యమైన పాటవిన్నాను. ఇంతకాలానికి నేడు నా జన్మం సార్థకమయింది. కంఠం కేవలమూ కిన్నెరస్వరము.

[అప్పుడు సుమతి మఱియొకపదము పాడుచున్నాఁడు.]

శంకరాభరణరాగము—ఆదితాళము.

పల్లవి

ఏమినేరమో నన్నుఁబ్రోవ నెంతభారమో
నావలన నీకెంతభారమో

అనుపల్లవి

సామజవరదుఁడని మునుపే సత్కీర్తిగల్గలేదా నాపై

చరణము

దీనబంధుఁడని దేవదేవుఁడని
మానఘనుఁడని ధర్మాత్ముఁడనుచు

జ్ఞానధనులు గుణగానము చేయ బి
రానఁజూడవు త్యాగరాజార్చితనాపై ఏమి.

విస్స—(యథాప్రకారముగా వీణెమీటుచు పాడునట్లు నటించుచు తనలో) ఇప్పుడు గొంతుక మారిపోయింది. ఇది వేరేస్వరం. ఆ పాడేది పిశాచంకాకపోతే యిన్ని గొంతుకలుండవు. (అని వికారచేష్టలు చూపుచున్నాఁడు.)

గాన—(సంతోషపరవశుఁడయి) ఇప్పుడు మహా హెచ్చుస్వరము మీద పాడుతూవున్నాడు. స్వరంలో యిందాకటికంటె కొంచెం సారస్యం తక్కువగా వున్నట్టున్నవి. లేదు. బాగానేవున్నది.

[అప్పుడు సంగీతరావును సుమతియు కలిసిపాడుచున్నారు.]

గంభీరకళ్యాణిరాగము—రూపక తాళము.

పల్లవి

రాదా నామీద దయలేదా మొరలిడగవిన

అనుపల్లవి

వాదా నీదాసుడ శ్రీవరద వేంకటేశ్వర విన

చరణములు

౧. పరమపురుషవినుము పతితపావన దీనజనావన
కరిమొరాలకించిన శ్రీహరిహరియని మొరలిడ విన రా.

౨. సతతము చాలామదిని నిజమ్ముగనమ్మిన యులద్రౌ
పదిమానము గాచిన శ్రీపతిగతి నీవనగా విన రా.

3. తిరముగ వరములొసంగేవరదుడ వీవయనుచు శ్రీ
హరి వరద వేంకటాద్రివిహార రారాయన విన గాదా.

గాన—(ఆలకించి) ఏమియీవింత! ఒక్కకంఠములోనుంచే రెండుస్వరములు వినపడుతూవున్నవి! ఇటువంటి విచిత్రం నేను యిదివఱకు